జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిరిపురం కూడలి నుంచి బహిరంగ సభా వేదిక అయిన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో అడుగడుగునా పూలు చల్లుతూ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మోడీ, ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు..

● వైకుంఠ యాత్ర

# మరణ మృదంగం.. మానవ తప్పిదం!

- తిరుమలలో 'కొండ'ంత విషాదం
- ఈఓ, అడిషనల్ ఈఓ, ఛైర్మన్ అనుభవరాహిత్యం
- పోలింగ్ బూత్‌ల మాదిరిగా తిరుమలలో ఆ కౌంటర్లేమిటి?
- గత పద్ధతి ఎందుకు పాటించలేదు?
- అడిషనల్ జేఈఓ నిర్ణయాలపై గత కొంతకాలం నుంచి విమర్శలు
- ఈఓ, అడిషనల్ ఈఓలపై వేటు వేయాల్సిందే
- దర్శనం టోకెన్ ఉంటేనే దర్శన నిబంధనే కొంప ముంచిందా?
- ఆ నిర్ణయం తీసుకున్నది ఎవరు?
- గతంలో ఎక్కడికక్కడ టోకెన్ల విధానం
- 94 టోకెన్ కౌంటర్లు పెడితే ఎందుకీ విషాదం?
- ఆ 5 వేల మంది పోలీసులు ఎక్కడున్నారు?
- ముందే ఊహించానన్న చైర్మన్ మరి ఎందుకు అప్రమత్తం చేయలేదు?
- టెంట్లు, తిండికూడా పెట్టలేని టీటీడీ వైఫల్యం
- కుట్ర కోణం లేకపోతే మంచిదే



కామెంట్

(మార్తి సుబ్రహ్మణ్యం)

" 4 డిసెంబర్ 2024 సంధ్య థియేటర్ దుర్ఘటనకు, 8 జనవరి 2025 తిరుమల తిరుపతి దేవస్థానం దుర్ఘటనకూ పెద్దగా తేడా ఏమీ లేదు. కొండంత నిర్లక్ష్యం సాక్ష్యం! మానవ తప్పిదాలే రెండు. సామాన్యుడే బలిపశువు"

– ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వరరావు.. తాజాగా తిరుమలకు వచ్చిన భక్తులను అధికారులు వైకుంఠానికి పంపించిన నిర్లక్ష్యంపై ఝుళిపించిన కొరడా ఇది.


నిజమే. పాపం కొండపై ఉన్న దేవుడిని చూసేందుకు వచ్చిన భక్తులను.. దేవుడిని చూడకుండానే దేవుడి దగ్గరకు పంపించిన



కొండంత నిర్లక్ష్యానికి మాటలు చాలవు. అవును ఇది నిస్సందేహంగా మానవతప్పిదమే. అధికారుల మధ్య సమన్వయ లోపం.. ప్రచార కాంక్ష.. మతిలేని నిర్ణయాలు.. అహంకారపూరిత ప్రవర్తన..వీటికిమించి అనుభవరాహిత్యం.. కలసి వెరసి ఆరుగురు అమాయక భక్తులను, 'టోకెన్ తీసుకుండానే వైకుంఠానికి పంపే'ందుకు కారణమవడం క్షంతవ్యం కాదు.

గత వారం రోజుల నుంచి వైకుంఠ ఏకాదశి దర్శనానికి వచ్చే భక్తులకు ఏర్పాటుచేసే సౌకర్యాలపై.. టీటీడీ చైర్మన్, ఈఓ, అడిషనల్ ఈఓ, ఎస్పీ సమీక్ష మీద సమీక్షలు నిర్వహించారు. ప్రెస్‌మీట్ల మీద ప్రెస్‌మీట్లు పెట్టారు. ఏర్పాట్లు అదుర్స్ అని ఎవరి భుజాలు వారే చరచుకున్నారు. కానీ అవేమీ ఆ భక్తుల ప్రాణాలు కాపాడలేక పోయాయి. వారి ప్రకటనలు నిజమే కామోసని నమ్మి వచ్చిన అమాయక భక్తులు క్యూలైన్లలో నలిగిపోయారు. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు? మూల్యం చెల్లించుకుంది ఎవరు? బాధ్యులను వదిలేస్తారా? ఇవీ భక్తకోటి సంధిస్తున్న ప్రశ్నలు.

దీనికి సంబంధించి ఈఓ,



మిగతా.. 2లో



## తిరుపతి వైకుంఠ ద్వార దర్శన

# టోకెన్ల జారీలో తొక్కిసలాట

- ఆరుగురు మృతి







**తిరుపతి, మహానాడు:** వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తోపులాట జరిగింది. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకోగా, శ్రీనివాసం వద్ద తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఉన్న కేంద్రంలో జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు భక్తులు మృతి చెందారు.

మొత్తంగా తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారు. అదే విధంగా సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటు చేసుకుంది. మొత్తంగా అస్వస్థతకు గురై రుయా ఆస్పత్రిలో 20 మంది, స్విమ్స్‌లో 9 మంది చేరారు.

భక్తుల రద్దీతో టీటీడీ నిర్ణయంలో మార్పు: భక్తుల రద్దీతో టీటీడీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే టోకెన్ల జారీకి నిర్ణయించారు. భక్తులు భారీగా తరలిరావడంతో టోకెన్ల జారీ ప్రారంభించామని టీటీడీ ఈవో అన్నారు. భక్తుల రద్దీని అదుపు చేసేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. అన్ని కేంద్రాల వద్దకు అదనపు బలగాలను తరలించారు.

### ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం

కాగా వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు రోడ్లపై గుమికూడకుండా సిబ్బంది పార్కులో ఉంచారు. పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. భక్తులను క్యూలైన్లలోకి వదిలే సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయక పోవడంతో తోపులాట జరిగింది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద షెడ్లు వేసి భక్తులను ఉంచారు.

మిగతా.. 2లో

## అభివృద్ధి ప్రదాతలకు

# అద్భుత నీరాజనం

- విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలసి ప్రధాని మోదీ రోడ్ షో
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు, కూటమి శ్రేణులు
- పూల వర్షంతో ముంచెత్తిన మహిళలు
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన నేతలు
- మిన్నంటిన జయహో మోదీ.. జయహో సీబీఎన్.. జయహో జనసేనాని నినాదాలు



**విశాఖ,మహానాడు:** విశాఖపట్నంలో అభివృద్ధి సంబరం అంబరాన్ని తాకింది. రాష్ట్రవ్యాప్తంగా రూ. 2.08 లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి విశాఖ వాసులతో పాటు యావత్ రాష్ట్ర ప్రజలు అద్భుత

మిగతా.. 2లో

- మోదీజీ... మీ బడి, నా బడి ఒకటే
- ప్రధాని మోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడు
- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు
- ఒకేరోజున రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఒక రికార్డ్
- ఇంతటి శుభదినం నా జీవితంలో మొదటిసారి
- నదుల అనుసంధానానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నా
- విశాఖపట్నం ప్రజావేదిక బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ప్రధాని మోదీతో కలిసి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం




# భవిష్యత్తులోనూ ఎన్డీయే కాంబినేషన్

**అనకాపల్లి,మహానాడు:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడని, మోదీ దేశానికే కాకుండా ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా గ్లోబల్ లీడర్‌గా ఉంటారని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ప్రధాని మోదీ స్ఫూర్తితో ముందుకెళ్తామని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో రూ. 2,08,548 కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం

మిగతా.. 11లో

# థ్యాంక్స్ లోకేశ్!



ఒక విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియేట్ ఒక గేంచేంజర్.

లాక్డౌన్ తరువాత ప్రపంచంలో పరిస్థితులు మారాయి.

పదవ తరగతి తరువాత ఇంటర్మీడియేట్‌లో పిల్లలను చేర్చడం మీద ప్రతి తల్లిదండ్రీ పడే తపన మామూలుగా ఉండదు.

టీనేజ్ వయసులో ఉంటారు పిల్లలు. తెలియక ఒక సారి ఇంటర్లో చేరాక, ఎంపీసీ చదివే పిల్లలు వైద్య విద్యకు, బైపీసీ చదివే పిల్లలు ఇంజినీరింగ్ చదువులకు మారే వెసులుబాటు లేదు.

పొరుగున కర్ణాటక లాంటి రాష్ట్రాలలో పిసిఎంబీ కోర్సు ఉంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, బాటనీ చదువుతారు. వారు జేఈఈకి, నీట్‌కు రెంటికీ ప్రిపేర్ అవుతారు. అలా మన రాష్ట్రంలో పూర్వం ఉన్న ఎంబైపీసీని తిరిగి ప్రవేశపెట్టడం మంచి నిర్ణయం. కష్టపడే విద్యార్థులు రెండిటిలో తమ అదృష్టాన్ని

మిగతా.. 10లో



06

ఇకపై కార్యకర్తలను గొప్పగా చూస్తాం..



10

తులసిబాబు టీడీపీ అయితే.. రఘురామకృష్ణంరాజు ఏ పార్టీ?



06

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయం

# ప్రజలు ఎన్డీఏ కూటమిని నమ్మారు

- వారి నమ్మకాన్ని నిలుపుకొన్నాము
- ఐదేళ్ల చీకటి పాలన నుంచి వెలుగు వైపు అడుగులు వేస్తున్నాం
- ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తోంది
- ఒకేసారి రూ.2 లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చాయి
- ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- మోదీ నిర్దేశకత్వంలో, చంద్రబాబు నాయకత్వంలో ముందుకు వెళ్తాం
- మోదీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలను ఏకతాటిపై నడిపిస్తున్నారు
- విశాఖపట్నం బహిరంగ సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విశాఖ,మహానాడు:** 'అభివృద్ధికి ఆస్కారమే లేని ఆంధ్రప్రదేశ్ నుంచి.. అభివృద్ధి పుష్కలమైన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి మేమంతా కష్టపడి పని చేస్తున్నాం. గత ఐదేళ్ల చీకటి రోజుల నుంచి, అరాచక పాలన నుంచి మళ్లీ వెలుగు రేఖలు రాష్ట్రంలో పూయించడానికి అడుగులు వేస్తున్నాం. దీనిలో భాగమే రాష్ట్రానికి ఒకేసారి రూ. 2.10 లక్షల కోట్ల పెట్టుబడులు, సుమారు ఏడున్నర లక్షల మందికి ఉపాధి కల్పించే మార్గాలను గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో తీసుకువచ్చాం. ఈ నిరంతర అభివృద్ధి యజ్ఞం కొనసాగాలి. ఎన్డీఏ కూటమిపై ప్రజలంతా ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొంటూ వారికి మరింత అండగా నిలుస్తామ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025

# ప్రజలు ఎన్డీఏ కూటమిని నమ్మారు

(మొదటిపేజీ తరువాయి..)

స్పష్టం చేశారు. గత ఐదేళ్ల అరాచక, అభివృద్ధి రహిత పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ మళ్లీ కొత్తగా తన ప్రయాణాన్ని అభివృద్ధి పథంలో మొదలుపెట్టబోతుందని చెప్పారు. బుధవారం విశాఖపట్నం వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రవ్యాప్తంగా రూ. 2.08 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పూర్తయిన పలు జాతీయ రహదారులు, ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆశేష జనవాహినిని ఉద్దేశించి పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "సదుద్దేశం.. సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది నిరర్థక నడకగా చరిత్రలో మిగిలిపోతుంది. ఒక సదాశయం.. సత్సంకల్పంతో ఇంకొకకరు కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజలతో మమేకమై వారందర్నీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మ నిర్భర్ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత, బాధ్యత తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజల గుండెల్లో దేశభక్తి, ధైర్యసాహసాలు నింపితే అది పటిష్టమైన, బలిష్టమైన భారత్ అవుతుంది.

అది ఒక రోజున అఖండ భారత్ గా వర్ధిల్లుతుంది. ఒక బలమైన భారత్ కోసం, ధృఢమైన దేశం కోసం, జగత్ అంతా వసుధైక కుటుంబం అనే భావన కోసం నాలుగున్నర దశాబ్దాలుగా పరితపిస్తూ, పరిశ్రమిస్తూ.. ఆ క్రమంలో ఎదురైన ప్రతి పరాజయాన్ని, ప్రతి అవమానాన్ని నవ్వుతూ స్వీకరిస్తూ.. వాటినే విజయానికి ఇంధనంగా వాడుకుంటూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. భారత దేశాన్ని ప్రపంచంలోనే మూడవ బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ కి నా తరపున, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున నమస్కారాలు.

నాలుగోసారి ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నమస్కారాలు. ఎన్డీఏ కూటమికి ఓటు వేసి 164 అసెంబ్లీ స్థానాలు, 21 పార్లమెంటు స్థానాలు కట్టబెట్టిన ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని నమ్మారు. నిలబడ్డారు. అలా నిలబడినందుకు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ రోజున ఈ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ హైడ్రోజన్ హబ్, అన కాపల్లి బల్క్ డ్రగ్ పార్క్, ఆరు కొత్త రైల్వే ప్రాజెక్టులు మొత్తం కలిపి రాష్ట్రానికి రూ.2 లక్షల పది వేల కోట్ల పెట్టుబడులు, ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

### అభివృద్ధిలో అందరికీ సమాన వాటా మోదీ సంకల్పం

అవినీతితో కూరుకుపోయి ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు లేక రాష్ట్రం విలవిల్లాడుతున్న సమయంలో ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. అందుకే ఈ రోజున రూ. రెండు లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులతో ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ఇవి కాకుండా కొత్త హైవేల నిర్మాణం, విస్తరణ, రాజధాని అమరావతికి పెట్టుబడులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీరు ఇవ్వాలన్న తపన ప్రధాన మంత్రిది.

ప్రజలు మా మీద పెట్టిన భరోసా.. నమ్మకం.. ప్రధాన మంత్రి గారిపై చూపిన నమ్మకం నేడు రూ. రెండు లక్షల కోట్ల



పైచిలుకు పెట్టుబడులుగా ఇక్కడికి వచ్చాయి. 70 ఏళ్ల పాలనలో మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు. ఆ గ్రామాలకు ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం కింద ఈ రోజున రోడ్లు వేయగలుగుతున్నామంటే దానికి ప్రధాని ముందుండి వెన్నుతట్టి నిధులు సమకూరుస్తుండడమే కారణం. భారత దేశంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆయన ఆశయం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాంధ్ర ఏ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడకూడదు. అభివృద్ధిలో అందరికీ సమాన వాటా ఉండాలన్న ఆయన సంకల్పమే ఈ రోజు ఈ పెట్టుబడులు. వారి సంకల్పానికి, సహకారానికి ఆయన మార్గదర్శకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

### రాష్ట్ర అభివృద్ధికి రేయింబవళ్లు కష్టపడతాం

ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఆంధ్రప్రదేశ్ అంధకారంలో కూరుకుపోయిన సమయంలో ఎన్డీఏ కూటమితో ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు మోదీ ఆశాజ్యోతిగా నిలిచారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అస్కారమే లేదు అనే పరిస్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్ర ప్రదేశ్ అని చెప్పుకొనేలా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ప్రధాన మంత్రి నిర్దేశకత్వంలో ముందుకు వెళ్తున్నాం. వారి సూచనలు, సలహాలతో రాష్ట్ర అభివృద్ధికి రేయింబవళ్లు కష్టపడతాం. దేశ ప్రగతిలో భాగస్వాములవుతాం. ప్రధాన మంత్రికి అండగా ఉంటాం.

ప్రజలు నమ్మకం పెట్టారు. మీరు పెట్టిన నమ్మకానికి ఈ రోజున రూ.రెండు లక్షలపై చిలుకు పెట్టుబడులు తీసుకు వచ్చారు. ప్రధాన మంత్రి, సమర్ధవంతులైన చంద్రబాబు నాయకత్వంలో మా సహచర మంత్రులు, కార్యకర్తలు అభివృద్ధిలో భాగస్వాములవుతాము. ప్రజలంతా ఇదే సహకారం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కోరుకుంటున్నాను" అన్నారు.

# అభివృద్ధి ప్రదాతలకు అద్భుత నీరాజనం

(మొదటిపేజీ తరువాయి..)

స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలసి మోదీ విశాఖ పురవీధుల్లో నిర్వహించిన రోడ్ షో ఆద్యంతం నభూతో నభవిష్యత్ అన్న చందంగా సాగింది. సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు రహదారికి ఇరువైపులా నిలబడి ఎన్డీఏ నాయక త్రయానికి పూల వర్షంతో ముంచెత్తుతూ స్వాగతం పలికారు. దేశ ప్రాంతం మొత్తం దద్దరిల్లింది. పూల వర్షం మధ్య ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధాని మోదీ , చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు. జనసంద్రమైన విశాఖ పురవీధుల్లో సుమారు కిలోమీటరు మేర 45 నిమిషాల పాటు ఈ రోడ్ షో సాగింది. రోడ్ షో సాగిన ప్రాంతంతో పాటు విశాఖ నగరం మొత్తం కూటమి పక్షాలైన జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల జెండాలు, భారీ స్వాగత హోర్డింగులతో నిండిపోయింది.

కూటమి ప్రభుత్వం ద్వారా తమ ఆకాంక్షలు





విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

నెరవేర్చేందుకు, తమ బిడ్డలకు భవిష్యత్తు ప్రసాదించేందుకు వచ్చిన గౌరవ ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపేందుకు ప్రజలు తరలి వచ్చి ప్లకార్డులతో తమ ఉద్దేశాన్ని అభిమాన నేతలకు తెలియజేశారు. ప్రజల హర్షధ్వానాల మధ్య మోదీ గారు, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బ్రహ్మరథం పట్టారు. రోడ్ షో ఆధ్యంతం జయహెూ మోదీజీ.. జయహెూ చంద్రబాబు.. జయజయహెూ జనసేనాని నినాదాలతో మార్మోగింది. రహదారి పొడుగునా ఉత్తరాంధ్ర సంప్రదాయ నృత్యాలు, తప్పెటగుళ్ల కళాకారులు వాద్యాలతో స్వాగతం పలికారు.

బుధవారం సాయంత్రం గం. 4.45 నిమిషాలకు ఐఎన్ఎస్ డేగా నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారితో కలసి నరేంద్ర మోదీ విశాఖ సిరిపురం జంక్షన్‌కి చేరుకున్నారు. ముగ్గురు నేతలు రోడ్ షో కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంపైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. రోడ్ షో మొదలవగానే ఒక్కసారిగా సంబరాలు మిన్నంటాయి. ప్రజల ఎన్డీఏ అనుకూల నినాదాలతో ఈ

### ప్రధానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, గవర్నర్ స్వాగతం

అంతకు ముందు రాష్ట్రవ్యాప్తంగా రూ. 2.08 లక్షల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు విశాఖ విచ్చేసిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘనస్వాగతం పలికారు.

# మరణ మృదంగం.. మానవ తప్పిదం!

(మొదటిపేజీ తరువాయి..)

అడిషనల్ ఈఓలపై వేటు వేయకపోతే.. పాలకులు ఆ నిర్లక్ష్యాన్ని సమర్ధిస్తున్నారన్న తప్పుడు సంకేతాలకు కారణమవడం ఖాయం. ఆ ఇద్దరినీ ఏరికోరి తెచ్చుకున్నందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంది. వయసు, అనుభవం, ధార్మిక వ్యవహారాలపై అవగాహన ప్రాతిపదికన కాకుండా.. కులం కోణంలో ఎంపిక చేస్తే, ఫలితాలు ఇంతకు మించి భిన్నంగా ఉండవన్నది హైందవుల మనోగతం.

సీఎస్ పదవి ఏ ఐఏఎస్ అయినా చేస్తారు. కానీ టీటీడీ ఈఓ, అడిషనల్ ఈఓలు కావడానికి ధార్మికంగా-నైతికంగా కొన్ని అర్హతలు అవసరం. అది ఎవరంటే వారు చేసే హెూదా కాదు. కనీసం పూజాదికాలు, సంప్రదాయం, ధర్మంపై అవగాహన అవసరం. గత పదేళ్ల నుంచి అలాంటి అర్హత లున్న అధికారి ఆ స్థానంలో కూర్చుంటే ఒట్టు. అర్హత ప్రాతిపదిక కాకుండా, కులప్రాతిపదికన జరుగుతున్న ఎంపికలే దానికి కారణమన్నది నిష్ఠుర నిజం.

ఫలానా బీసీకి ఒక పదవి ఇస్తే ఆ కులానికి చెందిన వారంతా తమ వైపు మొగ్గ చూపుతారనో.. ఫలానా ఓసీ అధికారికి ఆ పోస్టింగ్ ఇస్తే ఆ కులం వారంతా తమకు జై కొడతారన్న.. మతిలేని లెక్కలతో జరిపే నియామకాల ఫలితం ఇలాగే ఉంటాయన్నది, హిందూ సంస్థల వాదన. తాజా విషాదం చూసిన తర్వాతయినా పాలకులు మేల్కొని, టీటీడీ అంశాలపై అనుభవం, ధార్మిక అంశాలపై అవగాహన ఉన్న వారిని సలహాదారుగా నియమించడం మంచిది.

ఇక తాజా తొక్కిసలాట గురించి తనకు ముందే సమాచారం ఉందన్న చైర్మన్, ఆ మేరకు పోలీసులకు ఎందుకు అప్రమత్తం చేయలేదు? అధికారులకు ఆ మేరకు ఎందుకు ఆదేశాలివ్వలేదన్నది ప్రశ్న. అసలు 5 వేల మంది పోలీసు సిబ్బంది పనిచేస్తారన్న పోలీసులు, క్యూలైన్ల దగ్గర వందమందినయినా ఎందుకు నియమించలేదు? అంటే అసలు అంతమంది సిబ్బంది ఉన్నారా? లేకపోతే కాకిలెక్కలేనా? నిజంగా వేలమంది పోలీసులు ఉంటే ఇంత దారుణం ఎందుకు జరుగుతుంది? అన్న సందేహాలు తాజా విషాదం చూసిన వారికె వరికయినా వచ్చి తీరాలి.

అసలు దర్శనం టోకెన్ ఉంటేనే కొండపైకి దర్శనం అనుమతిస్తామన్న నిర్ణయం తీసుకుంది ఎవరు? టీటీడీ పాలకమండలా? లేక ఈఓనా? వారు కాకపోతే అడిషనల్ జేఈఓనా? అన్నది తేల్చాల్సి ఉంది. ఆ నిబంధన పెట్టకపోతే ఇంత విషాదం జరిగేది కాదు. కేవలం ఆ నిబంధనలతో ఒత్తిడి పెరిగి, ఆరుగురు భక్తులు వైకుంఠానికి టోకెన్ తీసుకోవల్సి వచ్చింది. అసలు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తాము తీసుకున్న నిర్ణయాలను అధికారులు, పాలకమండలి భేటీలో వివరించారా అన్నది కూడా సందేహమే. వీఐపీల సేవలో త రిస్తున్న అధికారులు భక్తుల సౌకర్యాల గురించి ఆలోచిస్తారనుకోవడం అమాయకత్వమే.

తాజా ఘటన అనంతరం మీడియాతో మాట్లాడిన ఈఓ.. వారి ప్రశ్నలకు బదులివ్వకుండా, థ్యాంక్యూ అని కారు డోరు వేసుకుని వెళ్లిపోవడం బట్టి.. అధికారుల అహంకారం ఇంకా 'కొండ'ంత ఉందని స్పష్టమవుతూనే ఉంది. నిజానికి ఇప్పుడున్న ఈఓ శ్యామలరావు, అడిషనల్ జేఈఓ చౌదరి, చైర్మన్ బీఆర్ నాయుడులో ఎవరికీ.. వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం లేదు. సరే పాలకమండలి బాధ్యత-పాత్ర తక్కువే ఉన్నప్పటికీ, అసలు నటన సూత్రధారులు ఈఓ-అడిషనల్ జేఈఓలే. ఇటీవలి కాలంలో ఈ ముగ్గురు చేసిన ప్రకటనలకు ఎక్కడా పొంతనే కనిపించదు. కాబట్టి చర్యలు వీరితోనే మొదలుపెట్టడం సబబన్నది భక్తుల ఆకాంక్ష. అటు చైర్మన్ సైతం ఇది అధికారుల నిర్లక్ష్యమేనని చెప్పకనే చెప్పారు కాబట్టి.. ఈఓ,అడిషనల్ జేఈఓలపై వేటు వేయటం ద్వారా, దిద్దుబాటుకు దిగడం మంచిది. క్యూలైన్ల నుంచి బయటకు వస్తున్న భక్తులను, పోలీసులు అమానవీయంగా చేతులు పట్టి లాగేయడం టీవీ చానెళ్లలో చూసిన దృశ్యాలే. ఇలాంటి అమాయనీయ, అనాగరిక చేష్టలే పాలకుల పతిష్ఠ దెబ్బతీసేవి! ఇలాంటి అనాగరిక చర్యల వల్ల ప్రభుత్వంపై భ క్తుల ఆగ్రహం పెరగడం ఖాయం. అక్కడ డ్యూటీలో డీఎస్పీ ఒకరు అనాగకరింగా ప్రవర్తించారని ఓ భక్తుడు చేసిన ఫిర్యాదు పరిశీలిస్తే.. భక్తుల నియంత్రణ విషయంలో పోలీసులకు తగిన శిక్షణ ఇవ్వలేదని అర్ధమవుతుంది. వేలాదిమంది భక్తులను నియంత్రించడం కష్టమే అయినప్పటికీ.. ఆ మేరకు సిబ్బందిని ఎందుకు పెంచేదన్నది ప్రశ్న.

టీటీడీ చరిత్రలో ఇలాంటి మరణ మృదంగం వినిపించిన దాఖలాలు లేవు. నిజానికి గతంలో టోకెన్లు ఎక్కడికక్కడే, ఆన్‌లైన్‌లో ఇచ్చే సంప్రదాయం ఉండేదని, ఇప్పుడు దానిని మార్చి అంతా తిరుపతికి వచ్చి తీసుకోవాలన్న నిబంధనే ఇంతమంది ప్రాణాలు తీసిందన్నది, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడి ఆవేదన.



గతంలో ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్ లోని భక్తులు అక్కడే టోకెన్లు తీసుకుని, వైకుంఠ ఏకాదశి దర్శనానికి వచ్చిన వైనాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా.. ఏదో ఎన్నికల పోలింగ్ బూత్‌ల మాదిరిగా కౌంటర్లు పెట్టడం ఎందుకు? 94 కౌంటర్లు పెడితే, ఒక్కో కౌంటర్ దగ్గర ఎంతమంది పోలీసులు కాపలా కాయాలి? మరి అంతమంది పోలీసులు అక్కడ ఎందుకు లేరు?

మరిప్పుడు కేవలం విష్ణువాసం, బైరాగిపట్టెడ, శ్రీనివాసం, సత్యనారాయణపురం వద్ద ఉన్న కౌంటర్ల వద్ద మాత్రమే తొక్కిసలాట జరిగి.. అక్కడే నలుగురు భక్తులు మృతి చెంది, 25 మంది గాయపడ్డారంటే.. మిగిలిన కౌంటర్లు పనిచేస్తున్నాయా? లేవా? లేకపోతే కౌంటర్ల సంఖ్య కాకిలెక్కలేనా? ఒకవేళ నిజంగా అవి పనిచేస్తే, అంతా ఒకే చోటకు ఎందుకు వస్తారు? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. పోనీ కౌంటర్లు పెట్టిన టీటీడీ.. అక్కడికి వచ్చిన భక్తులకు చలి నుంచి రక్షణకు కనీసం టెంట్లు ఏర్పాట్లు చేసిందా? వృద్ధులు, పిల్లలకు మంచినీరు, భోజనం లాంటి సౌకర్యాలు కల్పించిందా అంటే సమాధానం శూన్యం.

ఇక తాజా విషాదం వెనుక కుట్ర కోణం ఉందంటూ సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలు ఆందోళన కలిగించేవే. క్యూ లైన్లలో ఉన్న ఇద్దరు భక్తులే దీనికి కారణమన్నది ఆ వార్తల సారాంశం. అయితే అలాంటి కుట్రకోణమేమీ లేదని, అది అనుకోకుండా జరిగిన సంఘటనే అని చైర్మన్ ప్రకటించడం ఊరట. ఎందుకంటే ఆ కుట్ర కోణం చూపించి, విషాదాన్ని వెనక్కినెట్టి, కుట్రకోణాన్ని తెరపైకి తెచ్చే ప్రమాదం లేకపోలేదు.

ఏదేమైనా టీటీడీ చరిత్రలో తొలిసారి జరిగిన ఈ విషాద ఘటన ఇప్పటి పాలకర్గంతోపాటు, ఇద్దరు అధికారులకు మాయనిమచ్చ. ఇది వారి అసమర్ధ నిర్వహణకు నిలువెత్తు నిదర్శనం. ఈ విషాదాంతానికి నైతిక బాధ్యత వహించి ఆ పదవులకు రాజీనామా చేయడమే మంచిదన్నది భక్తుల వాదన. మరి ఆ ముగ్గురూ అలాంటి 'నైతిక బాధ్యత' తమకు ఉందని భావిస్తారో, లేదో చూడాలి.

## తిరుపతి వైకుంఠ ద్వార దర్శన

# టోకెన్ల జారీలో తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి..)

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

తిరుపతి తోపులాటలో భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న సీఎం చంద్రబాబు, టీటీడీ అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, ఘటనాస్థలంలో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

### అత్యంత బాధాకరం: హెూంమంత్రి అనిత

వైకుంఠ ఏకాదశి టిక్కెట్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోవడం అత్యంత బాధాకరం. గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో ఫోన్ చేసి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని హెూంమంత్రి ఆదేశించారు.

### వైద్య సౌకర్యాలు కలెక్టర్ పర్యవేక్షణ

క్షతగాత్రలకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ వెంకటేశ్వర్ ఆరా తీశారు. ఆయన రుయా ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం కొరకు చర్యలు చేపట్టిన అక్కడి వైద్యాధికారులను కోరారు. కలెక్టర్, జేసీ శుభం బన్సల్ కూడా ఉన్నారు. అలాగే, ఆస్పత్రికి టీటీడీ ఈవో శ్యామల రావు, టీటీడీ జే ఈ ఓ గౌతమి, వీరబ్రహ్మం, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు, టీటీడీ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులు వెళ్ళి పరిస్థితులను తెలుసుకున్నారు.









03

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025



## కడప నుండి రాయచోటి వరకు 4 లేన్ల
# రహదారి మంజూరుకు చర్యలు తీసుకోవాలి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి మండిపల్లి



**న్యూఢిల్లీ, మహానాడు:** న్యూఢిల్లీలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో ఆయన నివాసంలో సుమారు 45 నిమిషాల పాటు సమావేశమై పలురవాణా అంశాలపై చర్చించారు. రోడ్డు భద్రతా ప్రమాదల నివారణలో భాగంగా కడప - రాయచోటిలో నాలుగు కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం కాగా ఇటీవల సమగ్ర నివేదిక కేంద్ర రవాణా బృందంసిద్ధం చేసిందని, నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం ఆమోదం రూపంలో సహకారం అందివ్వాలని మంత్రి రాంప్రసాద్ కోరారు.

రాయచోటిలో సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ నిధుల ద్వారా రోడ్ల విస్తరణ గ్రామాల మండలాల కేంద్రాలు, జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీ సులువుతరం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని, ఎన్ హెచ్ నేషనల్ హైవేస్ లాజిక్ మేనేజ్మెంట్ ప్రాజెక్టును ఆమోదించి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి కోరారు.

కడప నుండి రాయచోటి వరకు నాలుగు లైన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాజంపేట - రాయచోటి - కదిరి రహదారి - రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మెరుగుపరిచేందుకు శాఖపరమైన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి కోరారు. దీనిపట్ల కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందిస్తూ రాష్ట్ర రవాణా అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ఫస్టియర్ పరీక్షలు అవసరం లేదు!

- ఇతర రాష్ట్రాలు ఈ విధానాన్నే పాటిస్తున్నాయ్
- 10 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం ఇది
- ఏళ్లుగా ఇంటర్‌లో సంస్కరణలు లేవు
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం
- 26 లోపు మీ అభిప్రాయాలు చెప్పండి
- ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా



**అమరావతి, మహానాడు:** విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా ఇంటర్మీడియేట్ విద్యలో సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు. ఇంటర్మీడియేట్ విద్యా మండలి ప్రతిపాదిత విద్యా సంస్కరణలపై బుధవారం తాడేపల్లిలోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యదర్శి కృతికా శుక్లా మాట్లాడారు.

ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో తీసుకువచ్చే సంస్కరణల ఫలితాలు 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయమని అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇందుకు జనవరి 26, 2025 లోపు వారి అభ్యంతరాలను, సూచనలను biereforms@gmail.com మెయిల్ కు చేయాలని, ప్రతిపాదిత సంస్కరణల విధానాలు bieap.gov.in అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మినహా దేశంలోని ఇతర రాష్ట్రాల బోర్డులు ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్ని నిర్వహించడం లేదన్నారు. అత్యధిక శాతం ఇంటర్ బోర్డులు, యూనివర్శిటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్ని మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. ప్రధానంగా విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని భావిస్తున్నామన్నారు. ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగుణంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలోనే ఆయా కళాశాలలు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను ఇంటర్నల్‌గా నిర్వహిస్తాయన్నారు. ఇంటర్ మొదటి సంవ త్సరంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్సీ సిలబస్ ను ప్రవేశ పెడుతున్నామన్నారు.

మొదటి ఏడాది పరీక్షల్ని పరిగణలోకి తీసుకోవడం లేదని, ఆ మార్కుల్నే అర్హతగా పరిగణిస్తున్నారన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఇంటర్మీడియేట్ విద్య సిలబస్ లో కొన్నేళ్ళుగా ఎటువంటి సంస్కరణలు జరగలేదన్నారు. అందుకే నాలుగు విధాలుగా వాటిని చేయాలని చూస్తున్నామని అందులో ప్రతిపాదిత సిలబస్ సవరణ, నూతన సబ్జెక్టు కాంబినేషన్ల ప్రతిపాదన, పరీక్షల్లో మార్కుల కేటాయింపు విధానంలో, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షలపై నిర్ణయం అనే నాలుగు అంశాలు ఉన్నాయన్నారు.

గతంలో చేపట్టబడిన సవరణలు సైన్స్ సబ్జెక్టులకు ఫస్ట్ ఇయర్ కు 2012-13లో, సెకండ్ ఇయర్ కు 2013-14 లో, ఆర్ట్స్ సబ్జెక్టులకు 2014-15లో, సెకండ్ ఇయర్ కు 2015-16 లో, లాంగ్వేజెస్ కు 2018-19లో, సెకండ్ ఇయర్ కు 2019-20 లో జరిగినట్టు తెలిపారు. పాఠశాల విద్యా శాఖ 2024-25 విద్యా సంవత్సరం నుండి 10 వ తరగతిలో ఎస్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టారని తదనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో విద్యాభ్యాసన ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా సాగడానికి ఎస్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఎస్‌సీఈఆర్‌టీ, జేఈఈ సిలబస్‌లతో సారూప్యత సాధించడానికి కూడా ప్రస్తుతం అమల్లో ఉన్న సిలబస్ ను సవరించవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు.

దేశవ్యాప్తంగా 15కు పైగా రాష్ట్రాల్లో ఇంటర్ విద్యలో ఎస్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టాయన్నారు. విద్యా రంగంలో విశేష అనుభవం కలిగిన విశ్వవిద్యాలయ ఆచార్యులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, జూనియర్ కళాశాల అధ్యాపకులతో ప్రతి సబ్జెక్టుకు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ చొప్పున మొత్తం 14 కమిటీలను ఏర్పాటు చేసి వారి సిఫార్సుల ప్రకారం మార్పులకు ప్రతిపాదించామన్నారు. సైన్స్ గ్రూపుల్లో ఉమ్మడి ఏపీలో చివరి సారి సిలబస్ సవరణలు జరిగాయన్నారు. దేశ వ్యాప్తంగా ఇంటర్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో మార్పులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఏర్పడు తుందన్నారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్ని బోర్డు నిర్ణయించిన సిలబస్, బ్లూ ప్రింట్ ఆధారంగా కాలేజీల్లో అంతర్గతంగా నిర్వహిస్తారన్నారు. ఇంటర్ సెకండియర్ పరీక్షల్ని సెకండియర్ సిలబస్ తో మాత్రమే నిర్వహించి ఫలితాలను విడుదల చేస్తారన్నారు.


ఈ ప్రతిపాదనలపై సలహాలు సూచనల్ని 2025 జనవరి 26లోపు ఇంటర్ బోర్డుకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యావేత్తలు సూచనలు చేయాల్సిందిగా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వారిని కోరారు. సవరించబడిన సిలబస్ ను విద్యా మండలి పోర్టల్ bieap.gov.in ఉంచామని అదేవిధంగా biereforms@gmail.com మెయిల్‌కు తమ అభిప్రాయాలను పంపాల్సిందిగా కోరుతున్నామన్నారు.

కొత్త ముసాయిదా ప్రకారం ఇంటర్ పరీక్షల విధానంలో కూడా సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు. ప్రతి సబ్జెక్టులో ఇంటర్నల్, ప్రాక్టికల్స్ తప్పనిసరన్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, ఖాళీలను పూరించడం, ఏకపద సమాధానాలు వంటి వాటికి మార్కుల్ని ప్రతిపాదించారన్నారు. వ్యాసరూప ప్రశ్నలకు ఎనిమిది మార్కులకు బదులు 5/6 మార్కులు కేటాయించాలని భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి.సుబ్బారావు, అకడమిక జాయింట్ సెక్రటరీ బి.విజయ భారతి, ఈఆర్టీడబ్ల్యూ రీడర్ ఎస్. కృష్ణ కాంత్, పరీక్షల ఓఎస్డీ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలపై వదంతులు నమ్మొద్దు

- సంస్కరణల కోసం అభిప్రాయాలు అడిగాం
- బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా

**అమరావతి, మహానాడు:** ఏపీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు అంటూ కొంతమంది చేస్తున్న ప్రచారం అబద్ధం. ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి కొన్ని సంస్కరణలను తీసుకువచ్చే విషయమై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల



Board of Intermediate Education
Andhra Pradesh

Press Note

Date: 08.01.2025

It is being reported in certain media that Intermediate 1st year Board exam is being discontinued from the Academic year 2025-26. It is hereby clarified that NO SUCH DECISION has been taken on the matter.

Proposed academic reforms in BIE have been made open to public for suggestions and comments on portal bie.ap.gov.in. Inputs can be sent to email id: biereforms@gmail.com by 26th January, 2025.

(Dr. Kritika Shukla, IAS)
Secretary,
BIE, AP

సలహాలను మాత్రమే కోరామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలెవరూ ఇలాంటి వదంతులను నమ్మొద్దన్నారు.






# విశాఖ జైల్లో ఫోన్లు.. పరారీలో వైసీపీ నేతలు?

(వాసు)

విశాఖ జైల్లో ఫోన్లు, గంజాయి దొరకడంతో ప్రభుత్వం సీరియస్ అయింది. హోంమంత్రి అనిత జైలును తనిఖీ చేశారు. తాము చాలా సీరియస్‌గా ఉన్నామని అందుకే సోదాలు చేసి ఎమేమి ఉన్నాయో బయటకు తీస్తున్నామని అంటున్నారు. అయితే ఇలా దొరకడం, పట్టుకోవడం తప్పన్నట్లుగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పిస్తున్నారు. కూటమి పాలనలో వ్యవస్థలు దుర్వినియోగం అవుతున్నాయని అందుకే జైళ్లలో ఫోన్లు, గంజాయి దొరుకుతున్నాయన్నారు. సోదాలు చేసి పట్టుకుంటే అభినందించాలి కానీ అమర్నాథ్ ఇలా భయపడుతున్నారేమిటా అని చాలా మంది ఆశ్చర్యపోయారు.

గుడివాడ అమర్నాథ్ భయం ఎందుకో తాజాగా బయట పడింది. పోలీసులు పూర్తి స్థాయి విచారణ చేసిన తర్వాత తేలింది ఏమింటంటే..జైల్లో బయటపడిన ఫోన్ల ఐఎంఈఐ ద్వారా కాల్ డేటా బయటకు తీస్తే ఆ ఫోన్లు వెళ్లింది వైసీపీ నేతలకే. ఫోన్లు దొరికింది. ఎంపీపీ కుటుంబం కిడ్నాప్ కేసులో జైల్లో ఉన్న నిందితుల బ్యారక్‌లోనే. వారు నిత్యం వైసీపీ నేతలతో టచ్ లో ఉండి వ్యవహారాలు చక్క బెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయంపై పోలీసులు పూర్తి సమాచారం సేకరించడంతో కొంత మంది అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒక వేళ జైలు నుంచి గుడివాడ అమర్నాథ్ కు కూడా ఫోన్ వచ్చి ఉంటే ఆయనకు కూడా గడ్డు పరిస్థితి తప్పదేమో?

వైసీపీ హయాంలో పరిపాలన ఎవరు చేశారన్నది పెద్ద సస్పెన్స్. రౌడీలు, ముఠా నాయకులదే రాజ్యం అయ్యేది. వైసీపీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేస్తే పోలీసులే పెద్ద పెద్ద డ్రామా ఆడారు. ఏ విషయం బయటకు రానివ్వలేదు. ఈ విషయంలో పోలీసులు చెప్పిన కథను ఎవరూ నమ్మలేదు. కానీ ఇప్పుడు ఈ కేసును బయటకు తీసి..మొత్తం గుట్టు రట్టు చేయాలని అనుకుంటున్నారు. అందుకు ఈ జైలు ఫోన్లు కూడా ఉపయోగపడే అవకాశం ఉంది.





# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

- కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం
- జనవరి 26 నుంచి రైతు భరోసా
- వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.12వేలు
- పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపాం. మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేశాం. మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. పాతబస్తీలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాం.

జనవరి 26 నుంచి రైతు భరోసా అందించబోతున్నాం. వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.12వేలు అందించబోతున్నాం. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాం. మొదటి ఏడాదిలోనే 55143 ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. ఏడాదిలో రూ.54వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేశాం. రూ.500 లకే సిలిండర్ ఇస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.

మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు 4000 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ బోతున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

# దేశ జిడిపికి దేవాలయాల సహకారం

- ఖజానాకు ఆదాయం సమకూరుస్తున్న దేవాలయాలు
- హిందూ భక్తుల విరాళాలతో పెరుగుతున్న జీడీపీ
- మసీదు, చర్చిల నుంచి రాని ఆదాయం


ఆలయ ఆర్థిక వ్యవస్థ దేశ జిడిపికి 2.32% సహకరిస్తుంది. ఢిల్లీలో, వందలాది మంది ఇమామ్‌లు మరియు మౌల్వీలు.. చేతిలో గిన్నెలతో కేజ్రీవాల్ తలుపు వద్ద నిలబడి, జీతాల కోసం అడుక్కుంటున్నారు. మరోవైపు, దేశ జిడిపికి దేవాలయాలు మాత్రమే 2.32% సహకరిస్తున్నాయని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ డేటా పేర్కొంది.

భారతదేశంలో 33,000 ప్రత్యేక దేవాలయాలు, 52 శక్తిపీఠాలు మరియు 12 జ్యోతిర్లింగాలతో సహా మొత్తం 18 లక్షల దేవాలయాలు ఉన్నాయి. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం, హిందువులు మతపరమైన తీర్థయాత్రల కోసం ఏటా ?4.74 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ యాత్రల వల్ల దేశవ్యాప్తంగా 8 కోట్ల మందికి ఉపాధి లభిస్తుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అమర్‌నాథ్ మరియు వైష్ణో దేవి తీర్థయాత్రల నుండి సంపాదిస్తున్న వారిలో 90% మంది ముస్లింలు మరియు సోమనాథ్ ఆలయం నుండి వచ్చే ఆదాయంలో 60% ముస్లింలకు కూడా వెళుతుంది.

కొందరు వ్యక్తులు, హిందూ మతాన్ని కించపరిచే ప్రయత్నాలలో, దేవాలయాలను నిర్మించడం వల్ల ప్రయోజనం గురించి తరచుగా వాదిస్తారు. పూలు, నూనె, దీపాలు, పరిమళ ద్రవ్యాలు, కంకణాలు, వెర్మిలియన్లు, పూజా సామాగ్రి, పెయింటింగ్స్ అమ్ముతూ లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారని వారు తెలుసుకోవాలి. మీరు నిశితంగా గమనిస్తే, ఒక చిన్న దేవాలయం కూడా కనీసం 25 మందికి జీవనోపాధిని అందిస్తుంది.

కాశీ విశ్వనాథ్ ఆలయంలో, వీల్‌చైర్‌లతో ఉన్న వ్యక్తులు రోజుకు కనీసం ?1,000 సంపాదిస్తారు. వివిధ దేవాలయాలలో చందనం పూసేవారు రోజుకు 300 నుండి 500 వరకు సంపాదిస్తారు. దేశంలో 3.5 లక్షల మసీదులు ఉన్నాయి, కానీ అవి ఉపాధిని సృష్టించడం లేదు. అలా కాకుండా చాలా రాష్ట్రాల్లో ఇమామ్‌లు, మౌల్వీలకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తూ రాష్ట్ర ఖజానాకు భారం మోపుతోంది.

ఈ జీతాలు దేవాలయాలు మరియు హిందువుల నుండి వసూలు చేయబడిన పన్నుల నుండి నిధులు పొందుతాయి.



అయినప్పటికీ వారిలో కొందరు హిందూ మతాన్ని విమర్శిస్తున్నారు. ఇది హిందువులు పెడుతున్న సెక్యులరిజం ఖర్చు. దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేయాలని లేదా మసీదులను కూడా అదే నియంత్రణలోకి తీసుకురావాలని, చాలామంది పదే పదే డిమాండ్ చేస్తున్నారు. అయితే, మసీదుల వల్ల ఎలాంటి ఆదాయం రాదని, వాటిని నియంత్రించడం వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం ఉండదనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం విలువ.

\- కె.నర్సింహులు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025




# కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం

- **ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క**

**హైదరాబాద్:** గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఈ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఈ శాఖలకు సంబంధించి వారు పలు అంశాలను చర్చించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నతనంలోనే మంచి పోషక ఆహారాన్ని అందించడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వారిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. జువైనల్ హోమ్స్ లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయి, ఇందుకుగాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్ కిడ్స్ అందిస్తామని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు తెలిపారు.

స్పోర్ట్స్ కిట్స్ అందజేయాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డికి సమావేశం నుంచి సూచించారు. శిశు విహార్ లో ప్రస్తుతం ఉన్న శిశువుల సంఖ్య వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సహాయం తదితర అంశాలపై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితి పైన డిప్యూటీ సీఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్ద వ్యాపారాలకు పనికొచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులకు స్వల్పకాలిక శిక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్ళలో వినియోగిస్తున్నారు, ఈ ప్రయోగం విజయవంతం అయితే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్ ల సేవలు వినియోగిస్తామని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు.

దీంతోపాటు ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ సెంటర్లు దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నాయని మంత్రులు వివరించారు. కేంద్ర సౌజన్యంతో కొనసాగుతున్న పథకాలు, నిధుల విడుదల, భవిష్యత్తులో ఈ పథకాలకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దకాలంగా గాడి తప్పిన నీటిపారుదల శాఖ

- **జనవరి మాసాంతానికి నీటిపారుదల శాఖలో పదోన్నతులు**
- **ఎక్కువ ఖర్చుతో తక్కువ ప్రయోజనం జరిగింది**
- **నీటిపారుదల శాఖ బడ్జెట్ లో 11000 వేల కోట్లు అప్పులకు, వడ్డీలకే సరిపోతుంది**
- **సంవత్సరం వ్యవధిలో 700 ఏ.ఇ.ఇ లు,1800 లష్కర్ ఉద్యోగాల భర్తీ**
- **మరో 1300 ఉద్యోగాల నియామకాలకుగాను పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు అనుమతులు**
- **యావత్ భారతదేశంలోనే తెలంగాణా నీటిపారుదల శాఖకు ప్రత్యేక గుర్తింపు**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్:** నీటిపారుదల శాఖలో జనవరి మాసాంతానికి పదోన్నతులతో పాటు బదిలీల ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాధ్,ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ. ఎన్.సి జెనరల్ అనిల్ కుమార్,ఇ. ఎన్.సి ఓ & యం విజయభాస్కర్ రెడ్డి లతో వేసిన ఫైవ్‌మెన్ కమిటీ సిఫార్సుల మేరకే ఈ ప్రక్రియ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంతకాలంగా న్యాపరమైన అడ్డంకులు ఉన్నందునే జాప్యం జరిగిందని వాటిని అధిగమించేందుకు ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

బుధవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో తెలంగాణా ఏ.ఇ.ఇ ల అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఇ. ఎన్.సి అనిల్ కుమార్, హరేరాం, డిప్యూటీ ఇ. ఎన్.సి కే. శ్రీనివాస్ లతో పాటు అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, సంఘం నేతలు బండి శ్రీనివాస్, నాగరాజు,సమర సేన్, సంతోష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దా కాలంగా నీటిపారుదల రంగం గాడి తప్పిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి గాను నీటిపారుదల శాఖా సంవత్సరానికి అప్పులకు, వడ్డీలకే 11,000 వేల కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గడిచిన ప్రభుత్వం ఎక్కువ ఖర్చుచేసి తక్కువ ప్రయోజనం పొందిందని, ఆ ఫలితం ఇప్పుడు రాష్ట్ర పర్సభుత్వానికి భారంగా పరిణమించిందన్నారు

అటువంటి నీటిపారుదల శాఖాను సంవత్సరకాలంగా గాడిలో పెడుతున్నామన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందేలా ప్రణాళికలు రూపొందించామని ఆయన తెలిపారు. మానవ వనరులు,మౌలిక సదుపాయాల మీద ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సంవత్సరం వ్యవధిలో 700 ఏ.ఇ. ఇ లను నియమించడంతో పాటు 1800 మంది లష్కర్ లను నియమించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మరో 1300 ఉద్యగాల నియమాకాలకై పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు అనుమతిచ్చామన్నారు.

యావత్ భారత దేశంలోనే ఇక్కడి నీటిపారుదల శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణా ప్రాంతంలోను ఇక్కడి ఇంజినీర్లు ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ లు నిర్మించారన్నారు. ఆధునిక దేవాలయాలుగా నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్,శ్రీశైలం వంటి ప్రాజెక్ట్ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదహరించారు. అటువంటి ఇంజినీర్లకు యువ ఇంజినీర్లు వారసత్వంగా ఎదగాలని ఆయన ఉద్బోధించారు.

# రేవంత్ రెడ్డి గారూ.. మీ పాలనలో పోలీసుల జీవితాలకే 'భద్రత' లేకపోవడం సిగ్గు చేటు

- **మాజీ మంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్, మహానాడు:** రిటైర్డ్ పోలీసు ఉద్యోగి సాధిక్ అలీ 8 నెలల నుంచి తనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నానని, ఇక అతహత్యే శరణ్యం అంటూ ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం.

మీ పాలన అన్ని వర్గాలతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా శాపంగా మారింది. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపే రోజుల్లో వారిని మానసిక క్షోభకు గురి చేయడం హేయమైన చర్య. దాదాపు 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి హక్కుగా రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఏడాది కాలంగా ఎదురు చూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం. కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకుంటే గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని దుస్థితికి విశ్రాంత ఉద్యోగులను నెట్టడం శోచనీయం. మరోవైపు నెట్వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించక ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీసులకు వైద్యం అందించే ఇహెచ్ఎస్, జేహెచ్ఎస్, ఆరోగ్య భద్రత పథకాలను సేవలను సైతం అటకెక్కించే పరిస్థితి కల్పించారు. అత్యవసర వైద్య సేవలు అందకుండా చేశారు.

ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే బకాయిలు చెల్లించి, ఉద్యోగులు, జర్నలిస్టులు, పోలీసులకు వైద్య సేవలు కొనసాగేలా చూడాలని, రిటైర్మెంట్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బెన్ఫిట్స్ ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

విజయవంతంగా ఉద్యోగాలు పూర్తిచేసి, జీవితంలో విజయం సాధించిన మీ సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కావు. పోరాడి పరిష్కారం చేసుకుందాం. మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది.

# జగన్ పాలనలోనే రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి

- **రాజమండ్రి పేపర్ మిల్లు యజమానులను ఎమ్మెల్యే, ఆయన తండ్రి బెదిరిస్తున్నారు**
- **ఇదిగో ఆ బెదిరింపు వీడియో.. వినండి**
- **వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గణాంకాలతో సహా వివరించిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్**



**తాడేపల్లి:** గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ చొరవతో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టులకే ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీతో శంకుస్థాపనలు చేయిస్తోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆక్షేపించారు. ఈ ప్రభుత్వంలో ఆరున్నర నెలల్లో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన గుర్తు చేశారు. రాష్ట్రానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రాజెక్టుల శంకుస్థాపనల కోసం రావడం మంచి పరిణామం. ఈరోజు ప్రధాని శంకు స్థాపనలు చేయబోయే గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వే జోన్, బల్క్ డ్రగ్ పార్కు.. ఇవన్నీ గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ చొరవతో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టులు.

నిజంగా వారికి దమ్ము, ధైర్యం ఉంటే, రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలి. అలాగే విశాఖస్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని ప్రధాని మోదీతో ప్రకటన చేయించడంతో పాటు, కర్నాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ప్లాంట్‌కు ఇస్తున్నట్లు రూ.15వేల కోట్ల కేటాయింపు జరిగేలా చూడాలి.

ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుపై వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఒప్పందం జరిగింది. బల్క్ డ్రగ్ పార్క్‌ను 17 రాష్ట్రాలతో పోటీ పడి, నాడు మన రాష్ట్రం సాధించింది. దక్షిణాదిలో మరే రాష్ట్రానికి అప్పుడు అది సాధ్యపడలేదు. పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారంటూ, టీడీపీ పిచ్చి విమర్శలు చేస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి రేటు ఎక్కువగా ఎవరి హయాంలో నమోదైంది అన్నది చూస్తే, పారిశ్రామికవేత్తలు అసలు ఎవరిని చూసి భయపడుతున్నారో అందరికీ తెలుస్తుంది. కేంద్రం చెప్పిన లెక్కల ప్రకారం చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి పారిశ్రామిక వృద్ధి రేటు 11.92 శాతంగా ఉంటే, 2024లో జగన్ దిగిపోయే నాటికి ఆ వృద్ధి రేటు 12.61 శాతంగా నమోదైంది.

ఇంకా చంద్రబాబు హయాంలో రాష్ట్ర రుణంలో 19.54 శాతం పెరుగుదల కనిపిస్తే, అది జగన్‌హయాంలో 15 శాతం మాత్రమే. అలాగే తలసరి ఆదాయం (పీసీఐ) 2018-19 నాటికి రూ.1.54 లక్షలు కాగా, 2023-24 నాటికి అది రూ.2.19 లక్షలకు పెరిగింది. పారిశ్రామిక ఉత్పత్తుల విలువలో చంద్రబాబు హయాంలో దేశంలో మన రాష్ట్రం 11వ స్థానంలో ఉంటే, జగన్ పాలనలో 2022-23 నాటికే 8వ స్థానానికి ఎగబాకింది. దేశ జీడీపీలో చంద్రబాబు హయాంలో మన రాష్ట్ర జీడీపీ వాటా 4.47 శాతం కాగా, జగన్‌గారి హయాంలో అది 4.83 శాతానికి పెరిగింది.

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోతున్నాయి. కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను దారుణంగా వేధిస్తున్నారు. వారిని బెదిరిస్తున్నారు. అంటూ రాజమండ్రిలోని ఇంటర్నేషనల్ పేపర్ మిల్లు నిర్వాహకులను రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తండ్రి ఆదిరెడ్డి అప్పారావు బెదిరిస్తూ మాట్లాడిన ఆడియో వినిపించారు. ఆ పేపర్ మిల్లు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ చౌదరి తాత చిట్టూరి ప్రభాకర్ చౌదరి గతంలో రాజమండ్రి ఎమ్మెల్యేగా పని చేశారు.

వేలకోట్ల టర్నోవర్ ఉన్న పేపర్ మిల్లు మూతపడితే అందులో పని చేసే వేలాది కార్మికుల జీవితాలు రోడ్డున పడిపోవా? అలా టీడీపీ నేతలు డబ్బుల కోసం బెదిరిస్తుంటే, వారు కంపెనీలు ఎలా నడుపుతారు? నిజానికి పేపర్ మిల్లు లాకౌట్ సమయంలో ప్రభుత్వం కలుగజేసుకుని, అది కొనసాగించేలా చూడటమో లేదా కార్మికులను ఆదుకోవాలన్న కనీస ప్రయత్నం కూడా చేయలేదని మార్గాని భరత్ ఆక్షేపించారు.

## కార్మికుల వేతన ఒప్పందంలో టీడీపీ పాత్ర లేదు

**- పేపర్ మిల్లు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ చౌదరి**

'తాము అధికారంలో ఉన్నప్పుడు 2019 జనవరిలో వేతన ఒప్పందం చేశామని టీడీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. కానీ అది అవాస్తవం. పేపర్ మిల్లు కార్మిక సంఘం తరఫున వేతన ఒప్పందం చేసింది నేను. తమ హయాంలో ఒప్పందం జరిగింది కాబట్టే అది తామే చేశామని టీడీపీ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. వేతన ఒప్పందంలో ఏ ఎమ్మెల్యే, లేదా మంత్రి సంతకం కూడా లేదు. టీడీపీ నాయకుల పాత్ర లేదని చెప్పడానికి ఈ ఒప్పందమే సాక్ష్యం'.

'నాటి ఎంపీ మార్గాని భరత్ నేతృత్వంలో కార్మికులకు రూ.6 వేలు చెల్లించేలా పేపర్ మిల్లు యాజమాన్యాన్ని ఒప్పిస్తే.. తండ్రీ కొడుకులు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్.. గత ఎన్నికల్లో లబ్ధి కోసం రూ.10 వేలు ఇప్పిస్తామని నమ్మబలికారు. ఎన్నికల్లో గెల్చిన తర్వాత నెల రోజుల్లో రూ.10 వేలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పేపర్ మిల్లు కార్మికులు నమ్మి ఓటేస్తే పట్టించుకోకుండా నట్టేట ముంచారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా అస్తవ్యస్తం

- **ఏడు నెలల్లో రూ.1.20 లక్షల కోట్లు అప్పులు**
- **ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలం**
- **వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రెస్‌మీట్**



**తాడేపల్లి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధ్వంసక పాలన సాగిస్తోందని మాజీచీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండి పడ్డారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని, దేశంలోని మిగిలిన రాష్ట్రాల కన్నా జీడీపీ పది శాతం తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు.

సంపద సృష్టిస్తానని పదేపదే సీఎం చంద్రబాబు చెబుతున్న మాటలకు అర్థం.. దేశంలోనే అత్యంత సంపన్నుడైన సీఎంగా తాను గుర్తింపు పొందడం అని అర్థం చేసుకోవాలి. ఆయన పాలనలోని ప్రజల జీవితాలు మాత్రం రోజురోజుకూ పేదరికం వైపు పయనిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని దూరం చేసింది. మేనిఫెస్టోలో చెప్పిన హామీల అమలుపై దృష్టి లేదు, కానీ ఏడు నెలల్లోనే ఏకంగా రూ.1.20 లక్షల కోట్లు అప్పులు తెచ్చారు. మరి ఈ నిధులను ఎవరి కోసం ఖర్చు చేస్తున్నారు?

వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మేనిఫేస్టోను తూచా తప్పకుండా అమలు చేశారు. ప్రజలకు సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి పక్కాగా పథకాలన్నీ అమలు చేశారు. ఈసారి ఆయన అధికారంలోకి వచ్చి ఉంటే.. గత ఏప్రిల్ నెలకు సంబంధించి వసతి దీవెన, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మే నెలలో విద్యాదీవెన, ఉచిత పంటల బీమా, రైతుభరోసా, మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ ఇచ్చేవారు. జూన్ నెలలో అమ్మ ఒడి, జులై లో విద్యాకానుక, వాహన మిత్ర, కాపునేస్తం, చిరువ్యాపారులకు జగనన్న తోడు వచ్చేవి. ఆగస్టులో రెండో విడత విద్యాదీవెన, నేతన్న నేస్తం అందేది. సెప్టెంబర్ లో వైయస్ఆర్ చేయూత, అక్టోబర్‌లో రెండో విడత రైతుభరోసా, నవంబర్‌లో మూడో విడత విడత విద్యాదీవెన, రైతులకు సంబంధించి సున్నావడ్డీ, డిసెంబర్ లో ఈబీసీ నేస్తం, లా నేస్తం జమ చేసేవారు. జనవరిలో జగనన్న తోడు, రైతుభరోసా జమ చేసే వారు.

కూటమి ప్రభుత్వం వాటిలో ఏ ఒక్కటీ ఈ ఏడు నెలల్లో ఇవ్వకపోయినా, ఏకంగా రూ.1.20 లక్షల కోట్ల అప్పు మాత్రం చేసింది. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు కొనసాగించక పోగా, ఈ ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదు. కొత్తగా ఒక్క ఉద్యోగం లేదు. నిరుద్యోగభృతి ఇవ్వడం లేదు. మరి తెచ్చిన ఆ అప్పంతా ఏమైందన్న దానికి సమాధానం లేదు. మరి మీరు చేస్తున్న అప్పులు ఎవరికి మేలు చేయడానికి? కూటమి ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో ప్రజల జీవన శైలి కూడా మారుతోంది. పథకాల అమలు లేక ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తోంది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా ప్రభావం చూపుతోంది ఎందరికో ప్రాణదానం చేసిన ఆరోగ్యశ్రీ వంటి మంచి పథకాలను కూడా నిర్వీర్యం చేస్తున్నారు. ఆ పథకంపై గత మా ప్రభుత్వంలో దాదాపు రూ.13 వేల కోట్లు ఖర్చు చేశాం. శస్త్ర చికిత్స తర్వాత రోగులకు విశ్రాంతి సమయంలో కూడా ఆర్థిక సాయం చేస్తూ, అమలు చేసిన ఆరోగ్య ఆసరాలో 24 లక్షల మందికి దాదాపు రూ.1400 కోట్లు ఇచ్చాం. కానీ, కూటమి ప్రభుత్వం, పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు కూడా చెల్లించడం లేదు.

ఏకంగా రూ.3 వేల కోట్లు బకాయి పడడంతో, ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద చికిత్సను పూర్తిగా నిలిపివేశాయి. అలా పథకాన్ని నిర్వీర్యం చేసి, ఇప్పుడు బీమా పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి దుయ్యబట్టారు.



**నందిగామ : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ ను కూటమి నేతలు, అధికారులతో కలిసి సందర్శించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025

# కేటీఆర్ ఏసీబీ విచారణలో లాయర్‌కు అనుమతి

- లైబ్రరీలో కూర్చుంటే కేటీఆర్ విచారణ కనిపిస్తుంది
- కేటీఆర్ విచారణను వీడియో, ఆడియో రికార్డు కుదరదు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏసీబీ విచారించడం ఖాయమయింది. కోర్టు ఆ మేరకు ఆదేశించిన నేపథ్యంలో.. కనీసం విచారణ తన న్యాయవాది సమక్షంలోనే జరగాలంటూ, కేటీఆర్ పెట్టుకున్న పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది. అయితే న్యాయవాది దూరంగా ఉండి విచారణను పర్యవేక్షించవచ్చని పేర్కొంది.

ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి ఏసీబీ విచారణకు తనతో పాటు లాయర్ ను తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ విచారణను వీడియో, ఆడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోరగా హైకోర్టు నిరాకరించింది. లాయర్ తో కలిసి రేపు ఏపీబీ విచారణకు వెళ్లాలని కేటీఆర్ కు సూచించింది. ఆ తర్వాత ఏమైనా అనుమానాలు ఉంటే మళ్లీ హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది.

తనతో పాటు లాయర్‌ను తీసుకెళ్లేందుకు అనుమతించాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, హైకోర్టు కొన్ని షరతులు విధించింది. విచారణ గదిలో కేటీఆర్, విచారణ అధికారులు మాత్రమే ఉంటారని, వారితో పాటులాయర్ కూర్చోవడానికి కుదరదని హైకోర్టు స్పష్టం చేసింది. ఏసీబీ కార్యాలయంలోని లైబ్రరీ గదిలో లాయర్ కూర్చోవచ్చని, లైబ్రరీలో కూర్చుంటే కేటీఆర్ విచారణ కనిపిస్తుందని హైకోర్టుకు అడిషనల్ అడ్వొకేట్ జనరల్ తెలిపారు. దీంతో, లైబ్రరీలో లాయర్ కూర్చోవాలని హైకోర్టు సూచించింది. ఫలితంగా విచారణలో తన లాయర్ పక్కనే ఉండాలన్న కోరిక ఫలించలేదు.

# వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల, మహానాడు: ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వైకుంఠ ద్వార దర్శనంపై మాట్లాడుతున్నారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) అన్ని ఏర్పాట్లు చేసిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. 10 తేదీన ఉదయం 4:30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం. వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం ఎనిమిది గంటలకు సర్వదర్శనం ప్రారంభం. టికెట్లు, టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి. 10 తేదీన ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు స్వర్ణ రథం.

అన్ని ప్రత్యేక దర్శనాలను పది రోజులు రద్దు చేశాం. టికెట్లు లేని భక్తులు తిరుమలకు వచ్చి ఇబ్బందులు పడకూడదని విజ్ఞప్తి. సామాన్య భక్తులకు ఎక్కువ సంఖ్యలో దర్శనాలను కల్పించేందుకు సిఫార్సు లేఖల దర్శనం రద్దు చేశాం. వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యభక్తులకే పెద్దపీట. సీఎం ఆదేశాల ప్రకారం సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశాం. మైసూరు నుంచి వచ్చిన నిపుణులతో చేసిన పుష్పాలంకరణలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మూడు వేల సీసీ కెమెరాలతో నిఘా. గోవిందమాల భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు ఉండదు....అందరు భక్తులతో కలిసి SSD టోకన్లు తీసుకొని వైకుంఠద్వార దర్శనాలకు రావాలని విజ్ఞప్తి. అసత్య ప్రచారాలు, అపోహలు నమ్మవద్దని భక్తులను కోరుతున్నా. భక్తులు మాస్క్ లాంటి స్వీయ జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి.





# ప్రభుత్వం భూమి ఇస్తే వైసీపీ నేతలు ఆక్రమించారు!

- ప్రశ్నిస్తుంటే దాడులు
- అర్జీలు స్వకరించిన మాజీ మంత్రి పీతల సూజాత, ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ

మంగళగిరి, మహానాడు: తమ సమస్యల పరిష్కారం కోసం వినతి దారులు తమ అర్జీలతో బుధవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పీతల సూజాత, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలు వారి నుండి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం మాధవరం గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలో ఉన్న పోడు భూములను తరతరాలు తాము సాగు చేసుకుంటున్నామని వాటికి ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.



- తన భర్త కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకున్న స్థలాన్ని ఆవుల చెన్నయ్య అనే వ్యక్తి కబ్జా చేసి తన భార్యాబిడ్డల మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని దీనిపై విచారించి తనకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా దుర్గి మండలానికి చెందిన జక్క శ్రీదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి కోరారు.



- పేదలు ఒక్క నెల కరెంట్ బిల్లు కట్టకుంటే ఫీజులు పీక్కు వెళ్లే అధికారులు గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకానిలో ఉన్న టెక్స్ టైల్ కంపెనీ విద్యుత్ శాఖకు కోట్ల రూపాయాలు బకాయిలు పెట్టినా పట్టించుకోలేదని.. బకాయిల వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని.. బిల్లులు చెల్లించకుండా కంపెనీ మూత పడిందని.. దీంతో డిస్కంకు భారీ నష్టం జరిగిందని దీనికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కె. వెంకటేశ్వరరావు అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం లింగమగుంట గ్రామానికి చెందిన మెడబలిమి మీనా విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త బాబూరావు వీఆర్ఏగా సర్వీసులో ఉండి మరణించారని.. కావున కారుణ్య నాయామకం కింద తన కుమార్తెకు ఏదైనా ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
- కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన తురక సుధాబాబు విజ్ఞప్తి చేస్తూ.. తమ చేత వరికోత మిషన్‌తో వరికోయించుకొని డబ్బులు ఇవ్వమంటే బండారు తిరుమలరావు ఇబ్బంది పెడుతున్నాడని.. డబ్బులు ఇవ్వను ఇష్టం వచ్చింది చేసుకోమని బెదిరిస్తున్నారని అతనిపై చర్యలు తీసుకొని తమకు రావాల్సిన డబ్బులు ఇచ్చేలా చూడాలని వేడుకున్నారు.
- గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగు గ్రామంలో గతంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని వైసీపీ నేతలు దౌర్జన్యంగా కబ్జా చేసి తమపై దాడులు చేస్తున్నారని వారి నుండి తనకు ప్రాణహాణి ఉందని తనకు గన్ లైసెన్స్ ఇచ్చి సాయం చేయాలని తోటకూర కోటేశ్వరరావు అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి వేడుకున్నారు.

# యథేచ్ఛగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల దుర్వినియోగం

- ఉపాధి హామీ నిధులతో దర్జాగా సొంత లేఅవుట్లకు రోడ్లు
- సర్పంచ్‌ల తీర్మానం లేకుండా పనులకు ఆమోదమా?
- నిబంధనలు ఉల్లంఘించి ఎమ్మెల్యేల సిఫార్సులకు పెద్ద పీట
- కూటమి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం
- నిధుల దుర్వినియోగంపై హైకోర్టులో పిటిషన్లు వేశాం
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి



తాడేపల్లి: కూటమి పాలనలో యథేచ్ఛగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల దుర్వినియోగం జరుగుతోందని, గ్రామాల్లో సర్పంచ్‌ల తీర్మానం లేకుండానే పనులకు ఆమోదం లభిస్తోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ఆక్షేపించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను కూటమి పార్టీ నేతలు తమ సొంత నిర్మాణాలకు వాడుకుంటున్నారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన ఆరోపించారు. దీనిపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్లు వేసినట్లు చెప్పారు. కూటమి నేతలకు దమ్ముంటే, ఉపాధి హామీ నిధుల వినియోగంపై చర్చకు రావాలని రవీంద్రారెడ్డి సవాల్ చేశారు.

ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి ఎంపీపీకి పంపితే, వారు జిల్లా పరిషత్‌కి పంపితే జిల్లా పరిషత్ అధికారులు కలెక్టర్‌కు పంపడం అనేది నిబంధన. కానీ చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘించి అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వారికే పనులు కేటాయి స్తున్నారు. చివరకు ఉపాధి హామీ పథకంలో పని చేసే దాదాపు 12 వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి వారి స్థానంలో టీడీపీ కార్యకర్తలను తెచ్చుకుంటున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ప్రతి పంచా యతీకి రూ.10 వేలు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఒక్క పంచాయతీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగానే కేంద్రం, ఆంధ్రప్రదేశ్‌కు కూడా రూ.1800 కోట్లు ఇస్తే, అది వారి ఘనత అన్నట్లు సీఎం, డిప్యూటీ సీఎం నిసిగ్గుగా ప్రచారం చేసుకున్నారు. వారికి నిజంగా గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల్లో అదనంగా ఒక్క రూపాయైనా తెచ్చారా? గ్రామాల్లో సర్పంచ్‌ల తీర్మానం లేకుండా ఎమ్మెల్యేల సిఫార్సులతో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించి నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. అలా స్థానిక సంస్థల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల విషయంలో తమ వైఖరి ఏమిటో ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టంగా చెప్పాలి.

అదే వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రతి గ్రామంలో దాదాపు రూ.2 కోట్ల వరకు వెచ్చించి సచివాయాలు, హెల్త్ సెంటర్లు, ఆర్బీకేలు, మిల్క్ చిల్లింగ్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపట్టడం జరిగింది. అలా గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మించి సంపద సృష్టించాం.

టీడీపీ కూటమి పాలనలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల దుర్వినియోగంపై మూడు జిల్లాల పరిధిలో జరిగిన పనులకు సంబంధించి ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించామని వెన్నపూస రవీంద్రారెడ్డి వివరించారు.

# సకల ప్రాజెక్టులతో మారనున్న బెజవాడ దశ!

విజయవాడ, మహానాడు: విజయవాడ దశ తిప్పే ప్రాజెక్టులు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వెస్ట్ బైపాస్



రోడ్డు వల్ల గన్నవరం నుండి ఎన్‌హెచ్-16 వరకు ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుంది. కృష్ణా నదిపై 3 కి.మీ. వంతెన పనులు 85% పూర్తి అయ్యాయి. ఈ ఏడాది మార్చి నాటికి అందుబాటులోకి రానుంది. ఇక మహానాడు రోడ్డు-నిదమానూరు ఫ్లైఓవర్ ఎన్‌హెచ్-16పై 6 కి.మీ. మేర నిర్మాణంలో ఉంది. ఇది మేలో ప్రారంభం కానుంది.

అమరావతి మెట్రో రైలు జులైలో ప్రారంభమై మూడు మార్గాలు గన్నవరం, బందర్ రోడ్, అమరావతిని కలుపుతుంది. విజయవాడ విమానాశ్రయం టర్మినల్.. ఇది రూ. 611 కోట్ల ప్రాజెక్టు.. 2025 జూన్ నాటికి పూర్తవుతుంది. జక్కంపూడి ఎకనామిక్ సిటీ విషయానికొస్తే 400 ఎంఎస్ఎంఇ యూనిట్లు, సత్వర గృహాల ప్రాజెక్టు పునరుద్ధరణ కానుంది. కొండపల్లి కోట అభివృద్ధి చేసి, పర్యాటక, వివాహ కేంద్రంగా మార్చడం, మచిలీపట్నం పోర్టు పనులతో జవహర్ ఆటోనగర్ పునరుద్ధరించి, ఆటోమొబైల్ హబ్‌గా మార్చనున్నారు. రియల్ ఎస్టేట్ బూమ్ రానుంది. దీంతో అమరావతి ప్రాజెక్టు రూపుదిద్దుకోనుండడంతో ఈస్ట్ బైపాస్ కారణంగా భూమి విలువలు పెరుగుతున్నాయి. అలాగే, భవిష్యత్ నీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు చేపట్టనున్నారు. భవానీ దీవి పునరుద్ధరించి, పారా సెయిలింగ్ వంటి చేర్పులకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

# పిలిస్తే పలికే ప్రజా నాయకుడు లోకేష్!

- మాజీ మంత్రి కేఎస్ జవహర్ ప్రశంస



అమరావతి, మహానాడు: యువనేత నారా లోకేష్ తన రాజకీయ ప్రస్థానంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడం గర్వంగా ఉంది. తన నాయకత్వంలో యువత కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలు, సమాజ శ్రేయస్సు కోసం చేపట్టిన సంస్కరణలతో ప్రజల మన్ననలు పొందుతున్నారని మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాదయాత్రలో ప్రజల కష్టాల స్వయంగా చూసిన లోకేష్...వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చినా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు తీసుకుంటూ ప్రజల కన్నీళ్లు తుడుస్తున్నారు. విదేశాల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న తెలుగువారికి ఆపన్న హస్తం అందించి కాపాడుతున్నారని పేర్కొన్నారు.

పిలిస్తే పలికే ప్రజా నాయకుడిగా లోకేష్ అనతికాలంలోనే పేరు తెచ్చుకున్నారు. లోకేష్ సారథ్యంలో సభ్యత్వ నమోదులో పార్టీ చరిత్ర తిరగరాసింది. ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ(టీడీపీ)కే ఉన్నారంటే అది లోకేష్ కృషి వల్లే. పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై సభ్యత్వం తీసుకోవడంలో కీలక పాత్ర లోకేష్‌దే. పార్టీ శ్రేణులను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారు. ఐటీ మంత్రిగా రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్లు పైబడి పెట్టుబడులు సాధించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టి ప్రక్షాళన చేస్తున్నారన్నారు.

# ఒడిశాలోని 'ప్రవాస భారతీయ దివస్'కు మంత్రి కొండపల్లి పయనం



అమరావతి, మహానాడు: ఒడిశా రాష్ట్ర రాజధాని భువనే శ్వర్‌లో నేడు 18వ ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమం ప్రారంభం కానుంది. రేపు కూడా ఉంటుంది. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరవుతున్నారు. కేంద్ర విదేశీ వ్యవహార శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ సమా వేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఆహ్వానం మేరకు మంత్రి కొండపల్లిను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ సమావేశంలో పాల్గొనవల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో పాల్గొనే నిమిత్తం మంత్రి శ్రీనివాస్ బుధవారం రాత్రి విజయనగరం నుండి బయలుదేరి భువనేశ్వర్ వెళుతున్నారు. ప్రవాస భారతీయ దివస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్న ప్రవాస భార తీయ ప్రముఖులు పలువురు ఈ సమావేశాలకు హాజర వుతారు. వివిధ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లడం తోపాటు, భారతీయ సంతతిలో విదేశాలలో ఎక్కువగా నివసించే ప్రవాసాంధ్రులను ఏకతాటిపై తెచ్చేందుకు, ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి శ్రీనివాస్ తెలిపారు.

ఇంతటి ప్రాముఖ్యత గల ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున తనకు పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



**జనవరి 13 నుంచి జరిగే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, దేవాదాయశాఖ తరఫున ఆహ్వానపత్రికను అందించారు.**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 09, జనవరి 2025

# ఓల్డ్ ఈజ్ గోల్డ్

- అమెరికాలో నులక మంచం ధర లక్షల్లో



మనం కాదనుకున్న నులక మంచం ,అమెరికాలో లక్షల్లో ధర పలుకుతోంది. గతంలో పల్లెల్లో కానీ ,పట్టణాల్లో కానీ నులక మంచాలు, నవారు మంచాలు, ఆ తర్వాత పేముతో అల్లిన మంచాలు.. ఇవే ఉండేవి. కాలక్రమేణా డబుల్ కాట్లు ,రంగ ప్రవేశం చేశాయి. పరుపులు వేలల్లో ధర పలుకుతొంది. వాటిని కొనుగోలు చేసే పరిస్థితి వచ్చింది.. చివరకు ఒళ్ళు నొప్పులు నడుము నొప్పులు కాళ్ళు నొప్పులు అంటూ డాక్టర్ దగ్గరికి పోయే పేషెంట్లకు వేరే రకం పరుపులు మెడికేటెడ్ బెడ్ అని చెప్పి అవి కూడా లక్షల్లో ధరలు పెట్టి ఇచ్చేస్తున్నారు.

ఇప్పుడు పరిస్థితి అది కాదు . మళ్ళీ నులక మంచాలు వైభవం తిరిగి వస్తుందా అని అనిపిస్తోంది . అయితే అది ఇక్కడ కాదు, అమెరికాలో .. ఆ దేశంలో ఒక్కో నులక మంచం ధర ఒకటిన్నర లక్ష నుంచి మూడున్నర లక్షల వరకు పలుకుతుంది. మీరు నమ్మలేని నిజం . అమెరికాలో ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఎత్సి తన వెబ్సైట్లో నులకమంచాలు ధరలు పెట్టింది. 50,000 నుంచి ప్రారంభమయ్యే నులకమంచం ధర మూడున్నర లక్షల రూపాయల వరకు ప్రస్తుతానికి ఆఫర్ చేస్తున్నారు . నులక మంచం సర్వకాల సర్వావవస్థల యందు ఆరోగ్యానికి శ్రేయస్కరం అన్నది ఎవరు కాదనలేని సత్యం.

ప్రకృతి వడిలో హాయిగా పవళించే అనుభవం నులక మంచం మీద నిద్రపోతే తెలుస్తుంది. ఒళ్ళు నొప్పులు దూరం అవుతాయి.నరాలు ఉత్తేజమై రక్తప్రసరణ సరిగా జరుగుతుంది.. ఆ రక్తప్రసరణ సక్రమంగా జరగడం వల్ల మెదడు ,గుండె ,నరాల జబ్బులు . వీటన్నింటికి కూడా సాధ్యమైనంత వరకు పల్లె ప్రజలు దూరంగా ఉండేవారు. నేటి నాగరిక యుగంలో లక్షల పెట్టి పరుపులు కొనే బదులు నులక మంచం మీద దుప్పటేసుకుని లేదా దుప్పట్లు లేకుండానే హాయిగా నిద్రలోకి జారిపోయే అనుభవం నేటి తరం యువకులకు లేదు.

కానీ నిన్నటి తరం పెద్దలు ఎవరైనా ఉంటే అది వాళ్ళ సొంతం. ఇప్పటికీ మనదేశంలోని పల్లె ప్రాంతాల్లో నులక మంచాల సంస్కృతి కనుమరుగైపోతున్నప్పటికీ అక్కడక్కడ కొనసాగుతూనే ఉన్నాయి. మరో విచిత్రం ఏమిటంటే చిన్న స్థాయి నుండి కోటీశ్వరులు అయినవారు పల్లెల నుండి పట్టణాలకు ఎదిగిన వారు నేటికి కూడా నిన్నటి తరం పెద్దలు రాజభవనాల లాంటి ఇల్లు కట్టుకున్నప్పటికీ వాటిల్లో నులక మంచం వేసుకొని పడుకుంటారనేది సత్యం.

కొంతమందికి నులక మంచం లేకపోతే నిద్ర పట్టదు అదే వారి జీవితం . ఆర్థికంగా ఎదిగినా , అధునాతన భవంతులు కట్టుకున్నప్పటికీ బెడ్ రూమ్ ల్లో నులక మంచం మీద పడుకోవడమే ఇష్టం. అలాంటి వాళ్ళు ఇంకా కొందరు ఉన్నారు . ఇప్పుడు నులక మంచం వాడడం మనకి నా మోషీగా అనిపించినప్పటికీ విదేశాల్లో నులకమంచాల సంస్కృతి బాగానే పెరిగిపోతుంది. మనం వదిలేసిన నులకమంచం ఇప్పుడు లక్షల్లో ధరపలుకుతొంది.. అందుకే ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనేది.



గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళ్లర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇంఛార్జీ కేసీ వేణుగోపాల్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.



గాంధీ భవన్‌లో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇంచార్జ్ కెసి వేణుగోపాల్‌కి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయం

- రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తున్న ప్రధాని మోడీజీ
- శక్తివంతమైన భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతాం
- మోడీ పీపుల్స్ మ్యాన్.... పేదవాడి కళ్లలో వెలుగుకు రూపం
- విశాఖపట్నం సభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్



**విశాఖ:** గత ప్రభుత్వ అసమర్థత వలన వెంటిలేటర్ పైకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని నరేంద్ర మోడీ ఆక్సిజన్ అందిస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖపట్నం ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్ వేదికపై నుంచి రాష్ట్రంలో రూ.2లక్షల కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా ప్రధాని మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రతి నెలా రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఏపీ ప్రభుత్వం నడుస్తోంది. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆక్సిజన్ అందిస్తున్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12157 కోట్ల కేంద్రం నుంచి సాయం



అందించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతనే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అయ్యాయి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకోవ డానికి మన విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు.

వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి 5 ఏళ్లు తీసుకున్న గత ప్రభుత్వాన్ని చూసాం. కానీ చంద్రబాబు గారు ఒకే ఒక్క సంతకంతో వెయ్యి రూపాయల పెన్షన్ పెంచారు. మూసేసిన అన్న క్యాంటీన్లు తెరిచాం, దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు, త్వరలోనే మెగా డీఎస్సి, త్వరలోనే జాబ్ క్యాలెండర్ ఇవ్వబోతున్నారు...దటీజ్ సిబిఎన్. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో ఈరోజు సువర్ణాధ్యాయం.

## వికసిత్ భారత్ స్ఫూర్తితోనే స్వర్ణాంధ్ర 2047

బ్యూటీఫుల్ సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం తరపున గౌరవ ప్రధాని నరేంద్రమోడీజీకి స్వాగతం. ప్రతి భారతీయుడి గుండెల్లో నరేంద్ర మోదీ. మోడీజీ కారణంగా ఈరోజు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. నరేంద్రమోడీ గారు పిఎం అనే పదానికి అర్థాన్ని మార్చేశారు, మామూలుగా పిఎం అంటే ప్రైమ్ మినిస్టర్, నరేంద్ర మోడీజీ పీపుల్స్ మ్యాన్.నరేంద్ర మోదీ జీ విజన్ గ్లోబల్. అయినా అతని హృదయం మాత్రం పేద ప్రజలతోనే ఉంటుంది. నమో అంటే పేదవాడి నమ్మకం, పేదవాడి భరోసా, దేశానికి ధైర్యం. పేదల చిరునవ్వు, మహిళల ఆత్మగౌరవం, యువత భవిత, అన్నదాత కళ్ళలో ఆనందానికి ప్రతిరూపం మోడీజీ.

వికసిత్ భారత్ 2047 విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేసి 2047 కి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తయారు చెయ్యాలనే లక్ష్యంతో మోడీజీ పనిచేస్తున్నారు. 2014 నాటికి ప్రపంచంలో 11 వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ నేడు 5 స్థానానికి వచ్చింది. వికసిత్ భారత్ -2047 లక్ష్యంతో టాప్ 1 లేదా 2 ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని మార్చేందుకు మోదీ కృషి చేస్తున్నారు. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ స్ఫూర్తి తో మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేశారు.

దిమాక్ ఉన్నవాడు దునియా మొత్తం చూస్తాడు. చంద్రబాబు విజన్ 2020 అంటే ఎంతో మంది నవ్వారు, వెటకారంగా మాట్లాడారు. కానీ ఇప్పుడు హైదరాబాద్ వెళ్లి చూస్తే ఆయన విజన్ 2020 లో చెప్పిన ప్రతి మాట నిజం అయ్యింది. వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రెన్యువబుల్ ఎనర్జీ, పోర్ట్స్, ఎయిర్పోర్ట్స్, స్పోర్ట్స్ ఇలా అన్ని రంగాల్లో నిర్ణీత లక్ష్యాలతో ముందుకు వెళ్లడమే స్వర్ణాంధ్ర 2047 ముఖ్యోద్దేశం.

## స్థిరమైన ప్రభుత్వాలు కొనసాగితేనే అభివృద్ధి

ఈ రోజు చరిత్ర లో నిలిచిపోతుంది. రాష్ట్ర దశదిశ మార్చే ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక విశాఖ రైల్వే జోన్. గత ప్రభుత్వం కనీసం భూమి కేటాయించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువత విశాఖ రైల్వే జోన్ ట్రాక్ ఎక్కింది. నేడుమోదీజీ దానికి శంకుస్థాపన చేశారు. రూ.1.85లక్షల కోట్లతో పూడిమడకలో ఎన్టిపిసి గ్రీన్ హైడ్రోజన్ హబ్, రూ.1877 కోట్లతో నక్కపల్లి లో బల్క్ డ్రగ్ పార్క్, రూ.10,500 కోట్లతో కృష్ణపట్నం లో పరిశ్రమల ఏర్పాటు, రూ.8016 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు... ఇంకా అనేక కార్యక్రమాలకు మోదీజీ శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర ప్రజల తరపున నరేంద్ర మోదీజీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. స్థిరమైన ప్రభుత్వ కొనసాగింపు అభివృద్ధికి చాలా ముఖ్యం. నరేంద్ర మోదీ మూడో సారి ప్రధాని అయ్యారు. మూడో సారి దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. అందుకే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఆలోచించాలి. 2014 - 19 వరకూ ఎన్డీయే ప్రభుత్వం లో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో మీకు తెలుసు. ఆ తరువాత 2019-24 నడుమ జరిగిన విధ్వంసం మీరు కళ్లారా చూసారు. అదే ఎన్ డిఎ ప్రభుత్వం కొనసాగించి ఉంటే రాష్ట్రం ఈ పరిస్థితుల్లో ఉండేది కాదు.

ఆంధ్రప్రదేశ్‌పై మోడీజీ చూపుతున్న ప్రేమ, అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ లోని డబుల్ ఇంజన్ సర్కారు వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధిస్తూ, శక్తివంతమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం వహించబోతోంది. ఆంధ్రప్రదేశ్ కు మీరు పెద్దన్నలా సహకారం అందించండి. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో మేం భాగస్వాములం అవుతాం. రాష్ట్రాలు బలోపేతమైతేనే జాతి బలంగా తయారవుతుందని నేను నమ్ముతాను. ప్రస్తుతం భారత్ లో నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్ ఎక్కడ చూసినా నమో మేనియా మారుమోగుతోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఇకపై కార్యకర్తలను గొప్పగా చూస్తాం..

- పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- మీపై అన్యాయాలు చేసిన వారిని ఉపేక్షించం
- వారిని చట్టం ముందు నిలబెడతాం.
- మనం ప్రతి పథకం గడప వద్దకే అందించాం
- ఒక్క పథకమూ ఇప్పుడు అందడం లేదు.
- పిల్లల ఫీజు రీయింబర్స్ మెంట్ ఎగనామం పెట్టిన ప్రభుత్వం
- విద్యాదీవెన, వసతి దీవెన పెండింగ్ లో రూ.3900 కోట్ల బకాయిలు
- రూ.3వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయిలు.
- సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా ఉపయోగించాలి
- ప్రతి సమస్య మీద సోషల్ మీడియాలో చంద్రబాబును నిలదీయాలి
- ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్



**తాడేపల్లి:**కార్యకర్తల విషయంలో ఇంతవరకూ ఒకలా చూశాం.ఇకపై మరోలా చూస్తాం. వారిని గొప్పగా చూస్తాం.ఈ విషయంలో మనంకూడా కొంత నేర్చుకోవాల్సి ఉంది. వైఎస్సార్సీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని భరోసా ఇస్తున్నాం. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం. మీపై అన్యాయాలు చేసిన వారి పేర్లు గుర్తుపెట్టుకోండి. వారిని చట్టంముందు కచ్చితంగా నిలబెడతాం. ఎందుకంటే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. వీళ్లే కొడుతున్నారు, మరలా అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఒక మనిషిని పదిచోట్ల తిప్పుతున్నారు. ఇవన్నీ కళ్లెదుటే కనిపిస్తున్నాయి. కచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉంటాను.

ప్రభుత్వ వ్యతిరేకత రావడానికి కనీసం ఏడాదైనా పడుతుంది కదా అని అందరూ అనుకుంటారు. కానీ కేవలం ఆరు నెలలకే కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటోంది. ప్రతి ఇట్లో ఇదే చర్చ కొనసాగుతోంది. కూటమి నేతలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో హామీలను 8 నెలల్లో పూర్తిగా గాలికొదిలేశారు.గతంలో మనం ఇచ్చిన పథకాలను రద్దు చేశారు. అవేవీ అమలు కావడం లేదు.

కూటమి నేతలు ఎన్నికల్లో ప్రతి ఇంటికి వెళ్లి... చిన్నపిల్లల దగ్గర నుంచి నీకు రూ.15 వేలు అని మొదలు పెట్టి... అదే ఇంట్లో నుంచి ఆ పిల్లల తల్లులు బయటకు వస్తే నీకు రూ.18 వేలు, అదే ఇంట్లో ఆ తల్లుల అత్తలు, పెద్దమ్మలు బయటకు వస్తే నీకు రూ.48వేలు, అదే ఇంట్లో నుంచి 20 ఏళ్ల పిల్లాడు బయటకు వస్తే నీకు రూ.36వేలు అని, రైతు కండువా వేసుకుని వస్తే నీకు రూ.20వేలు అని అందరికీ హామీలు ఇస్తూ వచ్చారు.

చంద్రబాబు హామీల అమలు చేయాలంటే రూ.1.72లక్షల కోట్లు ఇవ్వాలి అని చెప్పాను. ఇది అయ్యే పని కాదు ఆయన చెప్పినవన్నీ మోసాలు, అబద్ధాలు అని చెప్పాను. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్రలేపడమే అని చెప్పాను. ఆయన్ను నమ్మడమంటే.. పులినోట్లో తలకాయ పెట్టడమే అని చెప్పాను. ఇవాళ ఆ వీడియోలు చూస్తే.. జగన్ కరెక్టుగానే చెప్పాడనుకునే పరిస్థితి కనిపిస్తోంది. ప్రతినెలా ఏదో పథకం ద్వారా ప్రజలకు మేలు చేశాం.

జగన్ ఉన్నప్పుడు పలావు పెట్టాడు.ఇప్పుడు చంద్రబాబు పెడతానన్న బిర్యానీ పోయింది. జగన్ పెడుతున్న పలావూ పోయింది. చంద్రబాబుకూ, జగన్‌కూ మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారు. మన ప్రభుత్వంలో ఏ పథకమైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు డోర్‌డెలివరీ జరిగేది. మరి చంద్రబాబుకాలంలో ఎందుకు ఇలా జరగడంలేదు?. తేడా కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడు. మరి చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ ప్రతి ఇంట్లోనూ జరుగుతోంది. చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలన్నీ గాలికెగిరిపోయాయి. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక్కటే చర్చ.

ఏప్రిల్ నెలలో వసతి దీవెన, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నావడ్డీ, మే నెలలో జగనన్న విద్యాదీవెన, రైతులకు ఉచిత పంటల బీమా, రైతుభరోసా, మత్స్యకారులకు మత్సకార భరోసా వచ్చేది. డీజిల్ మీద సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం కూడా జరిగి ఉండేది. జూన్ నెల వచ్చేసరికి అమ్మఒడి వచ్చేది, జూలైలో వాహనమిత్ర,కాపునేస్తం, చిరువ్యాపారులకు జగనన్న తోడు వచ్చి ఉండేది. ఆగష్టులో జగనన్న విద్యాదీవన, నేతన్ననేస్తం డబ్బులుపడేవి. సెప్టెంబరు వచ్చేసరికి వైయస్సార్ చేయూత డబ్బులతో అక్కచెల్లెమ్మెల మొహాలు కళకళలాడుతూ ఉండేవి.

అక్టోబరులో వైయస్సార్ రైతుభరోసా రెండో విడత, నవంబరులో జగనన్నవిద్యాదీవెన, రైతులు సున్నావడ్డీ డబ్బులు జమ అయ్యేవి. డిసెంబరు నెల వచ్చేసరికి ఈబీసీ నేస్తం, లా నేస్తంతో పాటు 8వతరగతి చదువుతున్న పిల్లల చేతుల్లో ట్యాబులు కనిపించేవి. జనవరి నెల వచ్చేసరికి రైతులకు చివరిదఫా రైతుభరోసా, చిరువ్యాపారులకు జగనన్న తోడుతో పాటు సంక్రాంతి సమయానికి అక్కచెల్లెమ్మలకు ఆసరా డబ్బులు కూడా జమ అయ్యేవి. ఫిబ్రవరిలో విద్యాదీవెన, జగనన్న చేదోడు వచ్చేవి. ఐదేళ్లు ప్రతి సంవత్సరం, ప్రతి నెలా ఇలా షెడ్యూల్ ఇచ్చి చేసి చూపించాం. కేవలం ముఖ్యమంత్రి మారడంతో ఇవి



ఇప్పుడు జరగడంలేదు. ప్రతి ఇంట్లో ఈ చర్చ ప్రారంభమైంది.

ఇప్పుడు కూటమి నాయకులు ఏ ఇంటికీ వెళ్లలేరు, వారికీ ఆ ధైర్యంకూడా లేదు. వాళ్లు ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లాడు దగ్గర నుంచి పెద్దవాళ్లు వరకు ప్రజలు ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారు. మాకు ఇస్తామన్న రూ.15వేలు ఏమైందని చిన్నపిల్లలు, రూ.18 వేలు ఏమైందని తల్లులు, మా రూ.48 వేలు ఏమైందని ఆ తల్లుల అత్తలు, పెద్దమ్మలు, మా రూ.20వేలు ఏమైందని రైతులు, మా రూ.36వేలు ఏమైందని యువత ప్రశ్నించడానికి సిద్ధంగా ఉండడంతో వీళ్లు పోలేని పరిస్తితి.

ఆరు నెలల తిరక్కముందే రూ.15వేలు కోట్ల కరెంటు ఛార్జీలు భారీగా పెంచారు. కరెంటు బిల్లులతో పాటు ఏం చూసినా బాదుడే బాదుడు కనిపిస్తోంది. నేషనల్ హైవేల మీద టోల్ వసూలు చేయడం చూశాం. రాబోయే రోజుల్లో గ్రామీణ రోడ్లలో టోల్‌గేట్లు పెట్టి టోల్ వసూలు చేసే కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడుతున్నాడు. రిజిస్ట్రేషన్ ఛార్జీలూ పెరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్ ఫీజులు స్థలాల మీదనే కాకుండా పాతఇళ్ల మీదకూడా ఛార్జీలు వేస్తున్నారు. పది, పదిహేను సంవత్సరాల నాటి ఇంటికి కూడా తొలిసారిగా రేట్లు పెంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ కట్టే కార్యక్రమం చేస్తున్నారు. ఇలా ఏం తీసుకున్నా బాదుడే బాదుడు కార్యక్రమం చేస్తున్నారు.

మరోవైపు చదువుకుంటున్న పిల్లలకు ఫీజు రియింబర్స్ మెంట్ డబ్బులు చెల్లించడంలేదు. మనం ప్రతి మూడునెలలకూ విద్యాదీవెన కింద చెల్లించాం. అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చి త్రైమాసికానికి సంబంధించిన విద్యాదీవెన ఏప్రిల్ లో వెరిఫికేషన్ చేసి మే నెలలో పిల్లల తల్లుల ఖాతాల్లో జమ చేయాలి. మన హయాంలో ప్రతి మూడు నెలలకొకసారి... ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా, ఏ పిల్లాడి చదవు ఆగిపోకుండా మనం అడుగులు వేశాం. ఇవాళ జనవరి, ఫిబ్రవరి, మార్చి త్రైమాసికం నుంచి నాలుగు క్వార్టర్స్ కు సంబంధించిన ఫీజులు రూ.2,800 బకాయిలు పెట్టారు. వసతి దీవెన కింద ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో రూ.1100 కోట్లు కూడా ఇవ్వలేదు. మొత్తానికి విద్యాదీవెన, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజులు అందక పిల్లలు చదువులు మానేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీని నెలకి రూ.300 కోట్లుతో... 1000 ప్రొసీజర్లను 3300 వరకూ పెంచి గొప్పగా అమలు చేశాం. ఆరోగ్య ఆసరా కూడా అమలు చేశాం. ఇవాళ చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలోనే ఏకంగా మార్చి నుంచి రూ.3వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయిపెట్టారు. పేదవాడు ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి. నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందుకునే పరిస్థితి ఎక్కడా లేదు. ఉచిత పంటల బీమా గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. ఇ-క్రాప్ అసలు కనిపించడం లేదు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తానన్న రూ.20వేలు ఇవ్వలేదు. వాస్తవానికి విద్య, వైద్యం, వ్యవసాయం, పరిపాలన.. ఈ నాలుగు రంగాలను చూసుకోవడమే ప్రభుత్వం బాధ్యత. కాని ఈ నాలుగు రంగాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అన్నీ గాలికెగిరిపోయి రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది.

పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ప్రతి గ్రామంలో కూడా పార్టీ నిర్మాణం ఉంది. దీన్ని వ్యవస్థీకృతంగా తీర్చిదిద్దాలి. ఈ సంక్రాంతి నాటికి పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల ఏర్పాట్లన్నీ కూడా పూర్తికావాలి. నేను కూడా జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యనటకు వస్తాను. అక్కడే నిద్ర చేస్తాను.ప్రతి వారం మూడు రోజులు మంగళ,బుధ, గురువారాల్లో ఒక పార్లమెంటులో విడిదిచేస్తాను. ప్రతిరోజూ రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటాను. మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ పార్టీ బలోపేతం కావాలి.గ్రామస్థాయి కమిటీలు, బూత్ కమిటీలు ఇవన్నీకూడా బలోపేతం కావాలి.

మన దగ్గర నుంచి గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కమిటీ సభ్యుడు కూడా సోషల్‌మీడియాను వినియోగించుకోవాలి. ఫోన్ ఒక ఆయుధం కావాలి. ప్రతి ఒక్కరికీ వాట్సప్, ఫేస్ బుక్, ఇన్ స్టా, ఎక్స్, యూట్యూబ్ అకౌంట్ ఉండాలి. ప్రతి గ్రామంలో ప్రతి కమిటీ సభ్యుడు ఆ గ్రామంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ పోస్టు పెట్టాలి. పిల్లవాడు నా రూ.15 వేలు ఏమయ్యాయని ప్రశ్నించాలి. సూపర్ సిక్స్ ఏమైందని ప్రశ్నించాలి. తొలగిస్తున్న పెన్షన్లు మీద కూడా ప్రశ్నించాలి. ఇలా ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావాలి. అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నించాలి. ఇచ్చిన హామీల అమలుకు పట్టుబట్టాలి.

ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేనాటికి మన హయాంలో 66,34,742 పెన్షన్లు ఉంటే ఇవాళ చంద్రబాబు వచ్చిన తర్వాత డిసెంబరు నాటికి 62.81 లక్షలకు తగ్గిపోయాయి. అంటే 3.53 లక్షల పెన్షన్లు తగ్గించారు. ఇవి కాక ఇక దివ్యాంగుల మీదకూడా బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నారు. వీరి మీద చంద్రబాబు నాయుడు కమిటీ వేసి... వాళ్ల పెన్షన్లు తగ్గించే కార్యక్రమం మొదలు పెట్టారు. అంటే ఈ మార్చి నాటికి మరో 3 లక్షల పెన్షలు తగ్గించడమే వీరి ఉద్దేశం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025

# గుంటూరులో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి గురైన డివిజన్లలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభివృద్ధి బాటలు వేస్తున్నారు. అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలపై దృష్టి పెట్టి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. బుధవారం 21వ డివిజన్ లో రూ.1 కోటి 91 లక్షల 40వేల రూపాయల భారీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో భారీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం ఆనందంగా ఉందని, తొలి నుండి అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాల పై దృష్టి పెట్టానని తెలిపారు. ఇందులో భాగంగానే నిత్యం అభివృద్ధి పనులపై సమీక్షలు చేసి, పనులు ప్రారంభిస్తున్నట్టు మాధవి



తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాన్ వలి, చెన్నంశెట్టి శ్రీకాంత్, కంచర్ల సాంబశివరావు, కదిరి సంజయ్, ఆళ్ల హరి, విజయ లక్ష్మి, బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## కోడి పందాలు వద్దు!

- అధికారులు చర్యలు చేపట్టాలి
- హైకోర్టు ఆదేశాలు

**అమరావతి, మహానాడు:** కోడి పందాలు నిర్వహించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాల్సిందేనంటూ అధికారులకు సూచించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు.



## అరుదైన ఎంఏఎస్ వ్యాధికి శస్త్రచికిత్స

**విజయవాడ, మహానాడు:** ఏపీలో 10 లక్షల మందిలో ఒకరికి వచ్చే అరుదైన మెగా అయోటిక్ సింద్రోమ్(ఎంఏఎస్) వ్యాధికి విజయవాడలో వైద్యులు ఆధునిక పద్ధతుల్లో శస్త్రచికిత్స చేశారు. గుండె నుంచి శరీరం మొత్తానికి రక్తం సరఫరా చేయడంలో ప్రధానమైన బృహద్ధమని (అయోటా) ప్రమాదకర స్థాయిలో ఉబ్బిపోవడాన్ని ఎంఏఎస్ పిలుస్తారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఇలాంటి శస్త్రచికిత్స జరిగిన దాఖలాలు లేవు. ఏలూరుకు చెందిన వ్యక్తికి వైద్యులు శస్త్రచికిత్స చేశారు.

## నంద్యాల సబ్ రిజిస్టర్ నాయక్ అబ్దుల్ సత్తార్ సస్పెన్షన్!



**నంద్యాల, మహానాడు:** సబ్ రిజిస్టర్ నాయక్ అబ్దుల్ సత్తార్ సస్పెండ్ అయ్యారు. కోర్టు స్టే ఉండగా నంద్యాలలో ఆస్తి రిజిస్ట్రేషన్ చేశారు. ఈ చర్యపై కర్నూలు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డీఐజీ సోమవారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.సస్పెన్షన్ ఉన్నంత వరకు హెడ్క్వార్టర్స్ వదిలి బయటికి వెళ్లరాదని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## సంక్రాంతి సంబరాలు విజయవంతం చేయండి

- కమిషనర్ శ్రీనివాసులు

**గుంటూరు, మహానాడు:** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తెలుగు సంప్రదాయాలను నేటి తరానికి తెలియచేసేలా నిర్వహించనున్నా సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా అధికారులు, పుర ప్రముఖులతో ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలు కృషి



చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడి యంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు.

చిన్నారుల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరినీ అలరించేలా సంబరాలను రూపొందిస్తు న్నామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్ కుమార్, ఎన్టీఆర్ స్టేడియం మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల నుండి ప్రయాగ్‌రాజ్‌కు
# బయలుదేరిన శ్రీవారి కళ్యాణ రథం

**తిరుమల, మహానాడు:** జనవరి 13న ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభ మేళా ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరుమల నుండి బుధవారం ఉదయం శ్రీవారి కళ్యాణ రథం బయలుదేరింది. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి రథానికి మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చ జెండా ఊపి రథాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ బి.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న కుంభమేళాలో సెక్టార్ 6, భజరంగ్ దాస్ రోడ్డులోని నాగ వాసుకి దేవాలయం సమీపంలో యూపీ ప్రభుత్వం కేటాయించిన 2.89 ఎకరాల స్థలంలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. 170 మంది సిబ్బందితో నమూనా ఆలయంలో తిరుమల తరహాలో అన్ని కైంకర్యాలు నిర్వహిస్తా మని చెప్పారు. ఉత్తరాది భక్తులకు స్వామి వారి అర్జిత సేవలను తిలకించే భాగ్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 18,26 తేదీల్లో ఫిబ్రవరి 3 , 12 తేదీల్లో 4 సార్లు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మహా కుంభ మేళాను విజయవంతం చేసేందుకు అందరూ



సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మాట్లాడుతూ ..ప్రపంచం లోనే అతి పెద్ద ఉత్సవం కుంభమేళా కావడంతో అక్కడకు వచ్చే భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిం చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈవో గౌతమి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితుల. హిందూ ధర్మ ప్రచార పరిషద్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్‌లు రామకృష్ణ, మునిరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆటలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

- వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం, మహానాడు:** విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం మరింత బలపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రామచంద్ర పురం పాన్‌షాప్ అసోసియేషన్, వేమగిరి కోకో కోలా బాటిల్ యూనిట్ కంపెనీ సౌజన్యంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన వాసంశెట్టిసత్యం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహు మతులు పంపిణీ చేసి, వారిని మరింత ప్రోత్స హించారు. ఈ సంక్రాంతి ప్రజలందరికీ జీవి తాల్లో మరిన్ని వెలుగులు నింపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గంగరాజు, ప్రధానోపాధ్యా



యులు వీర రాఘవరెడ్డి, పీడీ జంపని రఘురాం, పాన్ షాప్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పడాల సూరిబాబు, సిరిగినేడి దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు లావణ్య, అనుపమ, గణేశ్వరి, రోషిని తదితరులు వ్యవహరించారు.

అలాగే ఈ బహుమతి ప్రదానోత్సవంలో కంచుమర్తి బాబురావు, విశ్రాంత ఉపాధ్యాయులు సలాది వెంకప్ప నాయుడు, పీడీ వీరబాబు, తది తరులు పాల్గొన్నారు.

# మన రాష్ట్రంలోనే మద్యం ధరలు తక్కువ

- ఒత్తిళ్లకు మా ప్రభుత్వం తలొగ్గదు
- ధరలు పెంచితే మద్యంప్రియులపై భారం
- యూబీ కంపెనీకి రూ.658.95 కోట్ల బకాయి
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్:** యునైటెడ్ బేవరేజస్ తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్‌కు ఇవాళే లేఖ రాసింది. ఇవాల్టి నుంచే సరఫరా ను ఆపు చేస్తున్నామని ప్రకటించింది. బీర్ల రేట్ల పెంపు అనేది హైకోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ పరిశీలనలో ఉంది. కమిటీ నివేదిక వచ్చాక .. దానిని పరిశీలించి ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటాం.

కమిటీ నివేదిక ఇవ్వకముందే బేవరేజ్ కార్పొరేషన్ పై ఒత్తిడి తీసుకురావడం సరికాదు. గుత్తాధిపత్యం ఉంది కాబట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఒత్తిళ్లకు మా ప్రభుత్వం తలొగ్గదు. బీర్ల ధరలు 33.1 శాతం పెంచాలని యుబి కంపెనీ కోరుతుంది. ధరలు పెంచితే మద్యంప్రియులపై భారం పడుతుంది. ముడి సరుకుల ధరలు పెరిగితే మద్యం ధరలు పెరుగుతాయి.

యూబీ కంపెనీ మార్కెట్ షేర్ 69 శాతం ఉంది.గత ప్రభుత్వం రాష్ట్ర మొత్తం రూ. 8 లక్షలకోట్ల అప్పులు చేసింది. బకాయిలు పెట్టింది. వాటికి నెలకు రూ. 6500 కోట్లు నెలవారీగా అసలు వడ్డీలు చెల్లిస్తున్నాం. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బల్లులు ఉన్నాయి. ఇందులో ఎక్సైజ్



శాఖకు సంబందించి రూ. 2.500 కోట్ల వరకు ఉంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.1130.99 కోట్లు బకాయిలు చెల్లించాం.యూబీ కంపెనీలకి కేవలం 658.95 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. తెలంగాణలో యూబీ బీర్లకు సంబంధించి 14 లక్షల కేసుల స్టాక్ అందుబాటులో ఉంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే మద్యం ధరలు తక్కువగా ఉన్నాయి. భవిష్యత్తులో కూడా మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో తక్కువగా ధరలు ఉండేలా చూస్తాం.

యునైటెడ్ బెవరేజెస్‌కు 7-12 -2023 నాటికి 407.34 కోట్లు చెల్లించాల్సి ఉంది. 7 -12 -2023 నుంచి 1130.99 కోట్ల బకాయిలను క్లియర్ చేసిన సర్కార్.యూబీ కంపెనీకి ప్రస్తుతం రూ.658.95 కోట్లు బకాయి చెల్లించాల్సి ఉంది.

## తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్లు బంద్




**హైదరాబాద్:** తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరాఫరా నిలిచిపోనుంది. TGBCL బకా యిలు చెల్లించకపోవడంతో బీర్ల సరాఫరాను నిలిపివేస్తున్నట్లు యూనైటెడ్ బ్రేవరీస్ ప్రకటిం చింది. అలాగే, 2019 నుంచి రేట్లను పెంచక పోవడంతో..భారీ నష్టాలు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.




# మీ పిల్లలు మిమ్మల్ని పట్టించుకోలేదా...?

రాసిచ్చిన ఆస్తి వెనక్కి తీసుకోండి

**అమరావతి, మహానాడు:** వయసు మీదపడిన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోకపోతే వారికి రాసిచ్చిన ఆస్తి వెనక్కి తీసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2007 సీనియర్ సిటిజన్ల చట్టం ప్రకారం తమను పిల్లలు సరిగా చూసుకోవట్లేదని తల్లిదండ్రులు ట్రైబ్యునల్ అధికారిగా ఉండే ఆర్డీవోకు ఫిర్యాదు చేయవచ్చు. విచారణలో నిజమని తేలితే ఆర్డీవో ఇచ్చే ఆదేశాల ఆధారంగా సబ్ రిజిస్ట్రార్లు ఆస్తి డాక్యుమెంట్లను రద్దు చేస్తారు.



## పూడికతీత పనులకు ‘కన్నా’ శంకుస్థాపన

**కంటెపూడి, మహానాడు**: సత్తెనపల్లి రూరల్ మండలం కంటెపూడి గ్రామం చేగు దాబా గార్డెన్స్ వద్ద లింగంగుంట్ల మేజర్ కాలువ పూడికతీత పనులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు. అలాగే, రాజుపాలెం మండలం కొండమోడు గ్రామం వీరమ్మ కాలనీ మసీదులో ఇస్తమ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మంగళగిరి పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించే ఉత్తర ద్వార దర్శనం, శంఖు తీర్థ కార్యక్రమానికి పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ నెల పదోతేదీన ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందని, భక్తులు స్వేచ్ఛగా, సౌకర్యవంతంగా దేవుడిని దర్శించుకోవ డానికి పోలీస్ శాఖ తరపున ఏర్పాట్లు చేశామన్నారు.**



## ఇండియాలో మళ్లీ ముకేశ్ అంబానీనే ఫస్ట్



**న్యూఢిల్లీ, మహానాడు:** దేశీయ అపర కుబేరుడు ముకేశ్ అంబానీ హవా కొనసాగుతున్నది. దేశీయ శ్రీమంతుల జాబితాలో ముకేశ్ తన తొలిస్థానాన్ని పదిలం చేసుకున్నారు. 2025కి గాను ఫోర్బ్స్ మ్యాగ్జైన్ విడుదల చేసిన జాబితాలో 95.4 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో తొలి స్థానంలో నిలిచారని పేర్కొంది. ఆ తర్వాతి స్థానంలో 62.3 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ నిలువగా, 42.1 బిలియన్ డాలర్ల సంపదతో శివ్ నాడర్ మూడో స్థానంలో నిలిచారు.




**వెలగపూడి సచివాలయంలోనీ బ్లాక్ నెంబర్ 5లో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి శుభాష్, స్పెషల్ సెక్రటరీ వాణీ ప్రసాద్, లేబర్ కమిషనర్ గంధం చంద్రుడు తో కలిసి కార్మిక శాఖ పై రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న AP B&OCW అడ్వజరి కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు రాజు..**

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 09, జనవరి 2025

## జగన్ పాలనలో నెట్‌వర్క్ ఆస్పత్రులకు
# రూ. 2,500 కోట్ల బకాయిలు!

- **టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆరోపణ**



**మంగళగిరి, మహానాడు:** కూటమి ప్రభుత్వపు అద్భుతమైన పాలనను చూసి వైసీపీ ఓర్చుకోలేకపోతోంది. రోజూ కూటమి ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తోంది. అభూత కల్పనలు సృష్టిస్తోంది. వైసీపీ సహచరులతో కలిసి ఇష్టమొచ్చిన రీతిగా ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. వైసీపీ హయాంలో భారీగా సొమ్ములు తాడేపల్లి ప్యాలెస్‌లో పోగేసుకున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆరోపించారు. ఈ మేరకు ఆయన పార్టీ ఇక్కడి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

సొంత ఖజానాని నింపుకోవడానికే జగన్ పాలనంతా సరిపోయింది. పేద ప్రజానీకం పొట్ట కొట్టారు. ప్రజానికానికి ఎంతో ఉపయోగపడే సీఎంఆర్ఎఫ్ ని ఇవ్వకుండా ఆపేశారని విమర్శించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... జగన్ హయాంలో ఆరోగ్యశ్రీ తప్పుడు తడకలుగా నడిచింది. తన హయాంలో జగన్ చేసిన జిమ్మిక్కులు అన్నీ ఇన్నీ కావు. రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం కల్పిస్తానని జగన్ అప్పట్లో డబ్బా కొట్టుకొని అమలు చేయలేదు. నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ. 2,500 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లారు. కేంద్రం నుంచి ఆయుశ్మాన్ భవ పథకం నుంచి రావాల్సిన రూ. 1500 కోట్లకు చిల్లులు పెట్టాడు.

ఆరోగ్యశ్రీ పథకం నిధులు సుమారు 5 నుంచి 10 కోట్లు తారు మారు చేసి తన పబ్బం గడుపుకొన్నారు. ప్రస్తుతం ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రంలో తిరగగలడు? ఎన్నికల కోడ్ వచ్చాక కూడా జగన్ తన తాబేదారులకు కాంట్రాక్టు బిల్లులు చెల్లించడానికి పడిన తాపత్రయం అంతా ఇంతా కాదు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించుకోవడానికి అనారోగ్యులను బలిపెట్టారు. రోగుల గురించి పట్టించుకోలేదు. వైసీపీ హయాంలో ఉచిత సేవలన్నారు.. అవి ఏమయ్యాయి? ఉచిత వైద్యం ఎక్కడికెళ్లింది? పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులొచ్చాయి. జగనన్న సురక్ష పథకం పేద ప్రజలకు ఏనాడు ఉపయోగపడలేదు.

కూటమి ప్రభుత్వం ఏడు నెలల్లోనే ఆరోగ్యశ్రీ పథకానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. రూ.15 వందల కోట్ల బకాయిలు తీర్చింది. జగన్ వలన ప్రజానికం చాలా ఇబ్బంది పడ్డారు. ఏప్రిల్ 1వ తేది నుండి హైబ్రిడ్ విధానం 25 లక్షలు ఆరోగ్యశ్రీనందించే బీమా విధానానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వైసీపీ హయాంలో ఆరోగ్యసురక్ష ప్రజార్భాటానికేతప్ప పనికిరాలేదు. ఫ్యామిలీ డాక్టర్ పథకం పత్తా లేకుండా పోయింది. సీఎంఆర్ ఎఫ్ ను అటకెక్కించారు.

మెడికల్ సీట్లను అమ్ముకున్నారు. బలహీనవర్గాల విద్యార్థులు డాక్టర్లు కావాలనే వారి కలను తుంగలో తొక్కారు. ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలందకుండా చేశారు. అనేక అరాచకాలు సృష్టించారు. ప్రజలకు నిధులందకుండా, ఆరోగ్యం అందకుండా చేశారు. ప్రజల జీవితాలతో నిత్యం ఆటలాడుకున్నారు. ఆనాడు చంద్రబాబు ఆరోగ్యశ్రీని పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన కోటి 20 లక్షల మందికి అందజేశారు. వైద్యం ఖర్చు రూ. 1000 దాటితే ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెప్పారు. కానీ ఆచరణలో మాత్రం ఎక్కడా అమలు కాలేదు.

# హామీలను అమలు చేసేందుకు కృషి

- **పీఏసీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం. 6 గ్యారంటీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే అమలు చేసేందుకు కృషి జరుగుతుంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ పీఏసీ సమావేశానికి రావడం చాలా సంతోషం.

ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన ఉంది. ప్రియాంక గాంధీ పైన బీజేపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. అంబేద్కర్ విషయంలో అమిత్ షా చేసిన అవమానకర మాటలు దేశ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అయింది. తెలంగాణ లో అన్ని ప్రాంతాలలో ఉద్యమాలు చేశారు. రాష్ట్రంలో రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, 500 రూపాయలు బోనస్ లాంటి అనేక పథకాలు అమలు చేసాము.

# బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి క్యాపిటల్ ఛైర్మన్‌గా మాటూరి రంగనాథ్

**అమరావతి,మహానాడు**

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) అమరావతి క్యాపిటల్ సెంటర్ ఛైర్మన్‌గా గుడివాడ అమ్మకన్ స్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నాగమల్లేశ్వరరావు ప్రకటించారు. విజయవాడ వేదికగా జరిగిన ప్రత్యేక కార్య క్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది.



అమరావతి క్యాపిటల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్ సత్యన్నారాయణ, కోశాధికారిగా కెపి కిరణ్, ఉపాధ్యక్షులుగా పట్నాయక్, రాజేష్, సంయుక్త కార్యదర్శిగా వి.వెంకట నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాటూరి రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పట్ల సానుకూలంగా ఉండటం పరిశ్రమకు కలిసి వచ్చే అంశంగా మారిందన్నారు.

సింగిల్ విండో విధానంలో అనుమతుల మంజూరు ప్రక్రియ వేగవంతం అయితే భవన నిర్మాతలకు మరింత మేలు కలుగు తుందన్నారు. ఇప్పటికీ కొన్ని సమస్యలు స్థిరాస్తి రంగాన్ని వెంటాడుతున్నాయని ,నారెడ్కో ,క్రెడాయ్ వంటి ఇతర అసోసియషన్లతో కలిసి వీటి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, మంత్రి నారాయణ ఇప్పటికే స్థిరాస్తి సమస్యల పరిష్కారం కోసం ఎంతో చేస్తున్నారని అభినందించారు.

**నూతన సంవత్సరం డైరీని అవిష్కరించిన లంకా దినకర్**

బిల్డర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా నూతన సంవత్సరం డైరీని ఇరవై సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అవిష్కరించారు.

ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో అమరావతి నిర్మాణం ప్రారంభం అయ్యిందన్నారు.

ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి బాస్కరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రమేష్, అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డి. పంకజ్ రెడ్డి, నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు జి. చక్రధర్, బాయ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, పూర్వ జాతీయ ఉపాధ్యక్షుడు వల్లభనేని వెంకటేశ్వరరావు, విజయవాడ క్రెడాయ్ అధ్యక్షుడు డి. రాంబాబు, రమేష్, సందీపని, బాలాజీ, ప్రభు, సందీపని తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ రింగు రోడ్డు ఆర్వోబికి
# రైల్వే శాఖ అంగీకారం



**గుంటూరు, మహానాడు:** పట్టణంలో ఇన్నర్ రింగు రోడ్డు ఆర్వోబికి రైల్వే శాఖ పచ్చజెండా ఊపింది. గడ్డిపాడు వద్ద పై వంతెన కోసం రూ.107.79 కోట్లు మంజూరు అయ్యాయి.

నాలుగు వరుసల్లో ఆర్వోబి నిర్మాణానికి రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో రింగు రోడ్డు పై వంతెన సాకారం కానుంది.

## విజయ్‌పాల్‌ను పోలీస్ కస్టడీ కోసం ఒంగోలుకు తరలింపు

**గుంటూరు, మహానాడు:** విజయ్‌పాల్‌ను పోలీస్ కస్టడీ కోసం ఒంగోలుకు తరలించారు. నిందితుడిని 24 గంటలపాటు ప్రకాశం జిల్లా పోలీసులు విచారించనున్నారు. గుంటూరు జైలు నుంచి తీసుకెళ్లి జీజీహెచ్‌లో వైద్యపరీక్షలు నిర్వహించారు. విజయ్‌పాల్ రఘురామ కస్టడీ టార్చర్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ విచారణ ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరగనుంది.

# థ్యాంక్స్ లోకేశ్!

(మొదటిపేజీ తరువాయి..)

పరీక్షించుకొంటారు. అప్పటి ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఇంజినీరింగ్, వైద్య విద్య వైపు వెళతారు. మేథ్స్ ఉండడం వలన పిజిక్స్ కొంత సులభంగా చెయ్యగలుగుతారు.

బోర్డు పరీక్షల మార్కుల మీద విపరీత శ్రద్ధ పెట్టే పెద్ద పెద్ద ప్రశ్నల సమాధానాలు మళ్లీ మళ్లీ వల్లెవేసే కష్టాలను తప్పించి, మల్టిపుల్ చాయిస్ కొచ్చన్స్ పెట్టడం వలన సబ్జెక్ట్ మీద కాన్సెంట్రేట్ చేస్తారు పిల్లలు. అలాగే ఎంట్రన్స్ పరీక్షల మీద సమయం కేటాయించి, శ్రద్ధ పెట్టే అవకాశం లభిస్తుంది. తక్కువ ఖర్చుతో వివిధ రాష్ట్రాలలో చేరి, బీఎస్సీ నర్సింగ్ చేసుకొని కేరళ పిల్లలు, దేశంలోని డాక్టర్లకంటే ఎక్కువ సంపాదిస్తున్నారు విదేశాల్లో, డిమాండ్ వలన. ఆ విధంగా చూసినా.. ఒక వేళ ఇంజనీరింగ్ వద్దనుకొని, నీట్లో రాకపోతే బీఎస్సీ నర్సింగ్ చేసుకొనే వెసులుబాటు కలుగుతుంది. బీఎస్సీలో హాస్పిటల్లో వాడే టెస్టింగ్ ఎక్విప్మెంట్స్ మీద కోర్సులకు కూడా డిమాండ్ వుంది. దానితో అతి తక్కువ ఖర్చుతో మంచి జీతాలు, విదేశీ అవకాశాలు లభిస్తాయి. దేశీయంగా కూడా డిమాండ్ వుంది. చాలా ఆసుపత్రులలో ఎమ్మారై స్కాన్ నుండి 2డి ఎకో వరకు ఆపరేటర్స్, డాక్టర్లకొరతతో ఆ స్కానింగులు వాయిదాలు వేసి, అపాయింట్మెంట్లు ఇస్తున్నారు. ప్రపంచం చదువుకొని వచ్చావు కాబట్టి నీకు ఇవన్నీ అర్థం అవుతాయి. పాదయాత్రతో ప్రజలలోకి వెళ్లావు కాబట్టి ఇక్కడ పరిస్థితులు నీకు అర్థం అయ్యింది. రెండూ చూసిన మీరు అవగాహనతో.. అద్భుతమైన నిర్ణయాలు తీసుకొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరపున మీకు కృతజ్ఞతలు.

# వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవు

- **ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సామన్య భక్తులకు పెద్దపీఠ**
- **జనవరి 9న భక్తులు సయంమనంతో టోకెన్లు తీసుకోవాలని విజ్ఞప్తి**
- **టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన తేది, సమయం ప్రకారం మాత్రమే దర్శనాలకు రావాలని భక్తులకు సూచన**
- **టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు**





**తిరుమల:** వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం ఉదయం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులు తిరుమలకు వస్తే దర్శనాలు చేయించడం సాధ్యం కాదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకు పదిరోజుల పాటు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని చెప్పారు. జనవరి 9వ తేది తిరుపతిలోని 8 కేంద్రాల్లోని 90 కౌంటర్లలో, తిరుమలలో ఒక కేంద్రం(తిరుమల స్థానికులకు మాత్రమే)లోని 4 కౌంటర్లలో భక్తులకు 10, 11, 12వ తేదీలకు సంబంధించి 1.20 లక్షల ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తామని, భక్తులు సంయమనంతో టోకెన్లు పొందాలని కోరారు.

13వ తేది నుండి 19వ తేది వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ చేస్తామని వెల్లడించారు. పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంటాయి కాబట్టి భక్తులెవ్వరూ అధైర్యపడకుండా టోకెన్లు పొందాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మాస్కులు ధరించి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు.

జనవరి 10వ తేది ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని, ఆ దర్శనాలు పూర్తికాగానే 8 గంటలకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో ఊరేగుతారని, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు మలయప్పస్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారి తెలిపారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

పదిరోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు చెప్పారు. తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతిస్తామన్నారు.

పదిరోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్ లైన్ బుకింగ్ రద్దు చేసి సీఆర్వో వద్ద సామాన్య భక్తులకు వసతి గదులు కేటాయిస్తామన్నారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

వీఐపీలకు జారీ చేసిన టికెట్లపై ముద్రించిన పార్కింగ్ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల తిరుపతి %ూాణ% కౌంటర్లలో అదనంగా 50 కెమెరాలతో భద్రతా పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా మంచినీరు, అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తామని చెప్పారు.

విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టి మైసూర్ దసరా ఉత్సవాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. టీటీడీ సమాచార కేంద్రాలు, ఎస్వీబీసీ చాన్లళ్లు, ఎస్వీబీసీ రేడియో, ఆల్ ఇండియా రేడియో, టీటీడీ వెబ్ సైట్స్, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా భక్తులకు అవసరమైన సమాచారాన్ని విస్తృత ప్రచారం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా తిరుపతిలోను, తిరుమలలోను అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాశ్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలి

- **జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత జరిగిన స్థాయిసంఘ సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు:** జిల్లాలో రూ. 97 కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి రహదారులు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సంబందిత అధికారులను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లాప్రజా పరిషత్ లో చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపి పుట్టామహేష్ కుమార్ మాట్లాడుతూ గుంతలు రహిత ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కోరారు. జిల్లాలో కీలకమైన ఏలూరు, జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారులతోపాటు మరికొన్ని రహదారుల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో కైకలూరు, ఉంగుటూరు, పోలవరం, దెందులూరు, చింతలపూడి నియోజకవర్గాల పరిధిలో 13 రహదారుల మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు.

కొద్దిపాటి వర్షాలకే బురదబారినపడి ప్రయాణికులు గత 5 సంవత్సరాల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వాటిని అధికమించేందుకు కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులకు జిల్లాకు రూ. 97 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందన్నారు. ఆపనులు పూర్తి నాణ్యతతో నిర్ధేశించిన సమయంలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంక్రాంతి నాటికి గుంతలు రహిత ఏలూరు జిల్లాగా రూపుదిద్దుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతిఒక్కరికి అందించే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 09, జనవరి 2025

# విపిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

- విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలోని 140 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్ ఆనంద్ , ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- దివ్యాంగుల కళ్ళల్లో సంతోషం
- తమను ఎవరూ పట్టించుకోకున్నా విపిఆర్ అక్కును చేర్చుకున్నారని భావోద్వేగం

**ఉదయగిరి:** ప్రజాసేవే ధ్యేయంగా జిల్లాలో ఫౌండేషన్ తరపున అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో దివ్యాంగులు పడుతున్న అవస్థలకు పరిష్కారంగా ట్రై సైకిల్స్ పంపిణీ ప్రారంభించినట్లు వివరించారు. బుధవారం ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరులో విభిన్న ప్రతిభావంతులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ , ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరితో సమానంగా విభిన్న ప్రతిభావంతులు జీవితంలో ఎదిగేందుకు వారికి మొబిలిటీ అతి ముఖ్యమన్నారు. అప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేయటం సంతోషకరమన్నారు. ఈ ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా 20 నుండి 25 కిమీ వరకు వెళ్లగలిగే సౌలభ్యం ఉన్నందున, వారి జీవనోపాధికి ఊతమిస్తాయన్నారు. విపిఆర్ ఫౌండేషన్ సమాజ అవసరాలకనుగుణంగా విస్తృతమైన సేవలు అందిస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఆర్‌సి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయిలో సేవలందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, మానవాభివృద్ధిలో విభిన్న కోణాలుంటాయని, వాటినన్నింటిని స్పృశిస్తూ సేవలందిస్తున్న వి పి ఆర్ ఫౌండేషన్ గొప్పదని కొనియాడారు.

పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే పరమార్థంగా 10 సంవత్సరాల క్రితం విపిఆర్ ఫౌండేషన్‌ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటినుండి సమాజంలోని పేద వర్గాలకు వివిధ స్థాయిల్లో విద్య, మంచినీటి వసతి తదితర సేవలందిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 150కి పైగా ఆర్‌ఓ ప్లాంట్లను నిర్మించామన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామని, అందుకే



మొదటగా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంను ఇక్కడి నుంచే ప్రారంభించామన్నారు. మొత్తం 140 మంది లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు అందిస్తున్నామన్నారు. ఇదేవిధంగా జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు త్వరలోనే అందిస్తామన్నారు. కేవలం ట్రై సైకిళ్లు అందజేయడమే కాకుండా వాటికి అవసరమైన మరమ్మత్తులు చేసేందుకు సైతం ప్రత్యేక వ్యవస్థను నియమిస్తున్నామన్నారు. ఇటువంటి సేవలే జీవితంలో గుర్తుండి పోతాయని, సేవా రాజకీయాలంటేనే తనకు మక్కువన్నారు.

ఉదయగిరి శాసనసభ్యులు సురేష్ మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందిస్తామన్నారు. అడిగిన వెంటనే 35 ఆర్ ఓ ప్లాంట్లను మంజూరు చేసిన విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల పేద ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేల కోట్ల ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ సహాయం చేసే గుణం కొందరికే ఉంటుందని, అటువంటి మంచి మనసు గల వ్యక్తి పార్లమెంట్ సభ్యులుగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. మంచి నాయకులను ఎన్నుకుంటేనే మంచి పాలన అందిస్తారని, అందుకు అసలైన తార్కాణం యంపియని అన్నారు. 140 మంది లబ్ధిదారులకు 140 ట్రై సైకిళ్ళతో పాటు అప్పటికప్పుడు ఎవరైనా వస్తే వెంటనే అందజేయుటకు అదనంగా మరో 10 శాతం తెప్పించిన గొప్ప మనసు వేమిరెడ్డి వారిదన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, స్థానిక నాయకులు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి
- ఈఎస్ఐ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీర్చిదిద్దాలి
- ప్రస్తుతం ఇన్సూరెన్స్ పర్సన్స్ 14 లక్షలు నుండి 25లక్షలు వరకు పెంచే విధంగా కృషి చేయాలి

**అమరావతి:** సచివాలయంలో ఈరోజు లేబర్ డిపార్ట్మెంట్ మరియు ఐ.ఎం.ఎస్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ మీటింగ్ ను ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఫ్యాక్టరీల, బాయిలర్లు బీమా వైద్యశాఖ శాఖ మంత్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నాలుగు ఈ.ఎస్.ఐ హాస్పిటల్స్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

అలాగే ఇన్సూరెన్స్ పర్సన్స్ (IP)లను ప్రస్తుతం14.5 లక్షలు ఉన్న ఇన్సూరెన్స్ పర్సన్స్ ను 25 లక్షలు పెరిగే విధంగా కార్మిక శాఖతో సమన్వయం చేసుకొని వారి సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్స్‌లను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఉన్న హాస్పిటల్స్ డిస్పెన్సరీలు డయాగ్నోస్టిక్ సెంటర్‌లను పూర్తిస్థాయిలో పని చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ముఖ్యంగా అవసరమైన సిబ్బందిని, పరికరాలు సమకూర్చటంలో తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలి. ఈ.ఎస్.ఐ.సి అందించే పనులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఎక్కువ ప్రయోజనం పొందుటకు అవసరమైన ప్రతిపాదనలు రెడీ చేయాలి అని సూచించారు. తనిఖీ అధికారులు లేకపోవడం వల్ల ఫ్యాక్టరీలలో, షాపుల్లో పనిచేయు కార్మికులకు ఈఎస్ఐ కార్డ్స్ నమోదు చేయలేకపోతున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైతే స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఇటీవల నాకు తణుకు ఎమ్మెల్యే తణుకులో, అలాగే మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడులో హాస్పిటల్స్ ఏర్పాటు చేయమని కోరారు. దానికి అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి నాకు అందజేయాలని తెలిపారు. స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ నుండి క్రింది స్థాయి డాక్టర్ల వరకు మరియు ఇతర ఉద్యోగులకు ప్రమోషన్స్ త్వరగా ఇచ్చేందుకు ప్రతిపాదనలు రెడీ చేయాలన్నారు.

కార్మిక శాఖ విషయానికి వస్తే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో కార్మిక శాఖ పాత్ర చాలా ముఖ్యమైనది. ఇందులో మన అధికారులు చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి, వాటి



ఫలితాలు ఎలా ఉన్నాయని, ఈ ప్రయోజనాలను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్తున్నారుని అధికారులను ప్రశ్నించారు. అలాగే ఏపీ లేబర్‌వెల్ఫేర్ బోర్డ్‌లో ఎలాంటి పథకాల అమలులో ఉన్నాయి. గత ప్రభుత్వం నిలుపుదల చేసిన పథకాల విషయంలో, మనం ఎలాంటి చర్యలు తీసుకోవచ్చునని వాటి ప్రతిపాదన కూడా సిద్ధం చేయాలని కోరారు. చంద్రన్న బీమా మీద విధి విధానాలు త్వరత్వర ఖరారు చేయాలి.

అలాగే మార్చి నెల నుండి పెండింగ్ క్లెయిమ్స్ ని కూడా త్వరగా పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఏ.ఎల్.ఓ.ఏ.సీ.ఎల్. డీ.సీ.ఎల్ మరియు ఇతర ఉద్యోగుల ప్రమోషన్లలో డిపిసీలు త్వరగా జరిపి పూర్తిచేయాలని కంపాశనేట్ అపాయింట్మెంట్స్ ఏమైన ఇవ్వాల్సి ఉంటే వారికి న్యాయం జరిగే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలి. ఈరివ్యూ మీటింగ్ లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాదు గారు, అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడు, ఐ ఎం ఎస్ డైరెక్టర్ ఐ ఆర్ టి ఎస్ ఆంజనేయులు, లేబర్ జాయింట్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్లు పాల్గొన్నారు.



# భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలే

- ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం తప్పిదమే
- దేవాదాయశాఖ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

**తాడేపల్లి:** ముక్కోటి ఏకాదశి ముందుగా అందరికీ తెలిసి వచ్చే కార్యక్రమం.అప్పటికప్పుడు వచ్చే కార్యక్రమం కాదు. లక్షల మంది వస్తారని తెలుసు. అయినా ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వం పూర్తిగా విఫలమై పోయింది. బాధ్యులమీద చర్యలు తీసుకోవాలి.

తిరుమలను రాజకీయ కేంద్రంగా టీటీడీ ఛైర్మన్ మార్చాడు. భక్తులను పక్కకు వదిలేసి వీఐపీల సేవలో ఛైర్మన్ తరిస్తున్నారు. టీటీడీ ఈవోకూ అక్కడి కార్యక్రమాలమీద అవగాహన లేదు.

వీళ్లంతా రాజకీయ అజెండాలో భాగంగానే తిరుమలకు వచ్చారు తప్ప, భక్తులకు సేవ చేయాలని కాదు. కనీస సౌకర్యలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. తొక్కిసలాటలో భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలే. నాలుగు దశాబ్దాల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయుడు కనీసం ముక్కోటి ఏకాదశి సందర్భాన కనీస ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు. ముఖ్యమంత్రి పబ్లిసిటీ స్టంట్లు ఆపి, భక్తులకు మంచి సౌకర్యాలు అందిచడంపై దృష్టిపెట్టాలి. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేస్తున్నా. గాయపడ్డ వారు కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను.



# తొక్కిసలాటలో శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుల మృతిపై జగన్ దిగ్భ్రాంతి

**తాడేపల్లి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ దర్శనం కోసం తిరుపతిలో టోకెన్లు జారీచేస్తున్న కేంద్రం వద్ద తొక్కిసలాటలో భక్తులు మరణించడంపై మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్. జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కోలుకోవాలని ఆకాంక్షించారు.

# టీటీడీ ఛైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి

తొక్కిసలాట.. ఎవరి పాపం - ఎవరికి శాపం

స్వామివారి భక్తుల మరణం బాధాకరం

వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి

తిరుమలలో ఏర్పాట్లులో లోపాలు లేకుండా చూడాలి

బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్



**విజయవాడ,మహానాడు:** తిరుమల స్వామి వారి వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తుల తోపులాట, తొక్కిసలాట కారణంగా ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని.., బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.. స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ.. టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు.

ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ ఛైర్మన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.. అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సేవలో తరిస్తూ, సామాన్య భక్తుల మరణాలకు పరోక్షంగా కారణమైన టీటీడీ పాలకమండలి మొత్తం రద్దు చేయాలని ఛైర్మన్ వెంటనే తప్పుకోవాలని ఆర్సీవై డిమాండ్ చేశారు

ఈ మేరకు బుధవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. "టీటీడీ అధికారులు కానీ, పాలకమండలి కానీ.. ఉత్తుత్తి ప్రచారానికి ఇస్తున్నంత సమయం ఏర్పాట్ల కోసం ఇవ్వలేదు అనిపిస్తుంది. టోకెన్లు జారీ కేంద్రాలు సమాచారం సరిగా లేదు, లక్షలాది భక్తులకు తగిన ఏర్పాట్లు లేవు, భక్తుల భద్రత విషయంలో ఏమరుపాటు తగదు.. ఇంకా దర్శనాలు ఆరంభం కాకుండానే ఈ ఘటన జరగడం దురదృష్టకరం.. మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున ఆదుకోవాలి. వీలైతే వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే రానున్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణము పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలకమండలి, ప్రభుత్వంపై ఉంది.. దీనిలో ఏమాత్రం అలసత్వం తగదు.. వైకుంఠ ద్వారా దర్శనాలు జరిగినన్ని రోజులు మరింత అప్రమత్తంగా ఉంటూ.. వీఐపి తాకిడి, సేవ తగ్గించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను" అని రామచంద్ర యాదవ్ ప్రకటన జారీ చేశారు.



జాతీయ రహదారుల భద్రత మాసోత్సవంలో భాగంగా ఎస్ నగర్ లోని ఉమేష్ చంద్ర ఐపీఎస్ విగ్రహం వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను పరిశీలించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# టీటీడీ చరిత్రలో ఇదొక చీకటిరోజు

- టీటీడీ ఛైర్మన్ తన టీవీ కార్యాలయాలను తిరుమల టిక్కెట్ల విక్రయ కేంద్రాలుగా మార్చారన్న ఆరోపణలు
- టీటీడీ ఛైర్మన్ సహా, స్థానిక ఎస్పీ, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలి
- తిరుపతి తొక్కిసలాట ఘటనపై టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి



**తిరుపతి:** ప్రభుత్వ వైఫల్యమే తొక్కిసలాటకు దారితీసింది. చిత్తశుద్ధిలేని వ్యక్తులకు, వివాదాస్పద వ్యక్తులకు టీటీడీ పగ్గాలు ఇచ్చారు. టీటీడీని రాజకీయ కేంద్రంగా మార్చారు. భక్తుల ప్రయోజనాలను గాలికి వదిలేశారు. అధికారంలోకి వచ్చింది మొదలు శ్రీవారి ఆలయ పవిత్రతను దెబ్బతీశారు. ప్రతిపక్షంపై దుష్ప్రచారానికి తిరుమలను, టీటీడీని వాడుకున్నారు.

గడిచిన ఐదేళ్లలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదు. మరి ఇప్పుడు ఎందుకు జరిగింది? శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులు తొక్కిసలాటకు గురికావడం, అందులో మరణించడం సాధారణ మైన విషయం కాదు. టీటీడీ చరిత్రలో ఇదొక చీకటిరోజు.చంద్రబాబు ప్రభుత్వం ఈపాపం మూటగట్టుకుంది. ప్రచా రాలు, ఆర్భాటాలు తప్ప ఆయనకు ఏమీ పట్టవు. గోదావరిలో పుష్కరాల తొక్కిసలాట ఘటన ఇప్పటికీ మనకు చేదు జ్ఞాపకమే. హిందూ ధర్మంమీద భక్తి, శ్రద్ధ ఈ ప్రభుత్వానికి లేకనే ఇలాంటి ఘటనలు. భక్తులకు అందించే సేవలు అత్యంత పవిత్ర మైనవి, వాటిని తేలిగ్గా చూడ్డంవల్లే ఇలాంటి ఘటనలు.పరమపవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజు దర్శనానికి లక్షలాదిమంది వస్తారని అందరికీ తెలుసు. తెలిసీ ఎందుకు ఏర్పాట్లు చేయలేకపోయారు?

తిరుపతిలో పోలీసు అధికారుల దృష్టి అంతా రాజకీయంగా కక్ష తీర్చుకునే కేసులపైనే ఉంది.

వైయస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడంపైనే వారి దృష్టి. తిరుపతి ఎస్పీ టీడీపీ కార్యకర్తగా మారి భక్తుల రక్షణ బాధ్యతలను పట్టించుకోలేదు. అధికారుల మధ్య, పోలీసుల మధ్య సమన్వయం లేదు. శ్రీవారి భక్తుల సేవకన్నా, టీటీడీ ఛైర్మన్‌కు రాజకీయ వ్యాఖ్యానాలే ఎక్కువ. ఆయన పనంతా రాజకీయ దుష్ప్రచారం చేయడమే. టీటీడీ ఛైర్మన్ తన టీవీ కార్యాలయాలను తిరుమల టిక్కెట్ల విక్రయ కేంద్రాలుగా మార్చారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. తొక్కిసలాట ఘటనపై వెంటనే విచారణ జరగాలి. టీటీడీ ఛైర్మన్ సహా, స్థానిక ఎస్పీ, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలి. అసమర్థ పరిపాలన అందిస్తున్న చంద్రబాబు శ్రీవారి భక్తులకు క్షమాపణ చెప్పాలి.

# రైతన్నకు మోసం

- రామన్నపై అక్రమకేసు
- నిరసిస్తూ ఆందోల్ నియోజకవర్గంలో మౌనప్రదర్శన

**ఆందోల్:** తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందంటూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా హామీలు అమలు చేయాలంటూ పట్టుబడుతున్న టిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం నిరసిస్తూ ఆందోల్ నియోజకవర్గం భారీ మౌన ప్రదర్శన నిర్వహించారు. ఆందోళన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నాయకత్వంలో వందలాది మంది మౌన ప్రదర్శనలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వాటిలో ప్రధానమైన రైతులకు ఇస్తానన్న భరోసా 15,000 ఇవ్వాలని, మహిళలకు 2500 ఇవ్వాలని , పింఛన్లను ఇవ్వాలని, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందుతో పాటు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు.

వీటిని అమలు చేయాలంటూ ప్రభుత్వంతో పోరాడుతున్న టిఆర్ఎస్ నాయకులు మీద టిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వం మీద తప్పుడు కేసులు బనాయించి అరెస్టులకు ప్రయత్నిస్తున్నారంటూ జోగిపేటలోని అంబేద్కర్ విగ్రహం వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు.

అనంతరం ఓ అంబేద్కరా... ఈ రాష్ట్రంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతుంది. నీవే కాపాడాలి, రాజ్యాంగ హక్కులకు రక్షణ లేకుండా పోయింది, తెలంగాణలో పౌరులకు మాట్లాడే హక్కు లేకుండపోయింది అంటూ రాసిన వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాసాంపల్లి నారాయణ తో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు వీరప్ప, లింగ గౌడ్, వీర రెడ్డి, విఠల్, నాగభూషణం, వెంకన్న, రమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 09, జనవరి 2025

# గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్‌గా ఏపీ!

- చంద్రబాబు నేతృత్వంలో 2047 విజన్ సాకారం
- పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు
- విశాఖలో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం, మహానాడు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2047 విజన్ సాకారం అవుతుందని, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ డీటీఐ(డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ), ఎస్టీపీఐ (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్-2025 కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మిట్ ను లాంఛనంగా ప్రారంభించారు.

ఏడు రంగాల్లో ఐటీ అభివృద్ధి, డీప్ టెక్నాలజీ ప్రాముఖ్యత, స్టార్టప్‌ల వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మట్లాడుతూ.. ఏపీలో సాంకేతిక అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్న ఈ సమ్మిట్ లో పాల్గొనడం చాలా గర్వంగా ఉంది. భవిష్యత్ లో ఏపీ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ హబ్ గా మారుతుంది. ఇన్నోవేషన్, డీప్ టెక్ నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి సాధ్యపడుతుంది. అభివృద్ధికి ఇన్నోవేషన్ చాలా ముఖ్యం. ఏఐ, రోబోటిక్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, హెల్త్ టెక్, ఎడ్యుటెక్, ఎనర్జీ స్మార్ట్ సొల్యూషన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీ రోబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. సామాజిక సమస్యల పరిష్కారానికి ఐటీ,ఎలక్ట్రానిక్స్,మెడ్ టెక్, స్మార్ట్ టెక్నాలజీస్ కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యరంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏవిధమైన మార్పులు తీసుకువచ్చిందో మనం చూశామన్నారు.



### ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం

2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. 2020 విజన్ భాగంగా చంద్రబాబునాయుడు ఐటీని అభివృద్ధి చేశారు. ఇప్పుడు విజన్ 2047లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం. చంద్రబాబునాయుడు సారథ్యంలో 2047 కలను సాకారం చేస్తాం. ఉద్యోగాలు పొందేందుకు, కల్పించేందుకు ఇన్నోవేషన్‌తో పాటు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు తీసుకువస్తాం. ఉన్నత విద్యను సంస్కరిస్తాం.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ ప్రస్తుతం 9వ స్థానంలో ఉంది. దీనిని 3వ స్థానానికి తీసుకువస్తాం. ఇందుకు పరిశ్రమ వర్గాలు తమవంతు సహకారం అందించాలి. విశాఖలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర సాంకేతిక విప్లవంలో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్ తనవంతు పాత్ర పోషించాలి. సంక్షోభాలనే అవకాశాలుగా మలచుకోవాలని మా నాయకుడు చెప్పారు. ఇది మన అవకాశమని మంత్రి అన్నారు.



### అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం

ఏపీ అభివృద్ధికి ప్రధాని ఎంతో సహకరిస్తున్నారు. నేడు రెండు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం. రాయలసీమలోని అనంతపూర్ కు కియా పరిశ్రమ రావడం ద్వారా తలసరి ఆదాయంలో మూడో స్థానంలో ఉండి గోదావరి జిల్లాలతో పోటీపడుతోంది. కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్ గా రూపొందిస్తాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా మారుస్తాం. ఉత్తరాంధ్రకు త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద కెమికల్ పార్క్ రాబోతోంది. విశాఖకు డేటా సెంటర్ తీసుకువస్తాం. త్వరలోనే టీసీఎస్ రాబోతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను నెలకొల్పుతాం. పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు.





విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ.. ఏపీలో ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. సంక్షోభాలనే అవకాశాలుగా మల్చుకుందాం. ఈ ఐదేళ్లు చాలా కీలకం. నూతన ఆవిష్కరణలకు సిద్ధంగా ఉన్నాం. విశాఖను ఐటీ హబ్ గా మార్చేందుకు అవసరమైన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. పరిశోధన రంగాన్ని కూడా మెరుగు పర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎన్ఎఫ్ ఛైర్మన్ శ్రీధర్ కొసరాజుతో పాటు కేడీఈఎమ్ ఛైర్మన్ బీవీ నాయుడు, అలోన్ఓఎస్ కో-ఫౌండర్ సీపీ గుర్నాని, ఎస్టీపీఐ డైరెక్టర్ సి.కవిత, ఐటీఏఏపీ ప్రెసిడెంట్ లక్ష్మీ ముక్కవిల్లి తదితరులు పాల్గొన్నారు.

# తులసిబాబు టీడీపీ అయితే.. రఘురామకృష్ణంరాజు ఏ పార్టీ?

- రఘురామ గుండెపై ఎక్కిన తులసి బాబుపై ఫిర్యాదు
- తులసి నాటి సీఐడీ చీఫ్ సునీల్ అనుచరుడని ఆరోపణ
- ఆయన ఫిర్యాదుతో విచారణకు హాజరయిన తులసిబాబు
- ఒంగోలు ఎస్పీ ఆఫీసు దగ్గర తులసి అనుచరుల హల్‌చల్
- లోపలికి అనుమతించని పోలీసులు
- చంద్రబాబు, తులసిబాబుకు జిందాబాదులపై విస్మయం
- గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే అనుచరుల హంగామా
- ఆ ఎమ్మెల్యేకి తులసి ప్రధాన అనుచరుడట
- మరి తులసి టీడీపీ అయితే. రాజు ఏ పార్టీ ఎమ్మెల్యే అంటూ సోషల్‌మీడియాలో వ్యంగ్యాస్త్రాలు
- ఎట్టకేలకు తులసిబాబు అరెస్ట్
- నేడు గుంటూరు జైలుకు తరలింపు
- నిందితుడు-బాధితుడు ఇద్దరూ ఒకే పార్టీనా?

( మార్తి సుబ్రహ్మణ్యం)



సహజంగా రాజకీయాల్లో బాధితులు-నిందితులు ఎదురెదురు పార్టీల్లో ఉంటారు. అంటే ప్రత్యర్థి పార్టీలో కొనసాగుతుంటారు. కానీ ఈ ఏడు నెలల కాలంలో అది రివర్సయింది. ఐదేళ్ల జగన్ జమానాలో ఎవరైతే రెచ్చిపోయి, టీడీపీ కార్యకర్తలపై దాడులు చేశారో..ఎవరైతే టీడీపీ కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారో, విచిత్రంగా అదే నిందితులు, వారి బాధితులున్న టీడీపీలో చేరుతున్నారు.

ఇటీవల ఇబ్రహీంపట్నంలో అప్పటి మంత్రి దేవినేని ఉమాపై రెచ్చిపోయి, నానా తిట్లు తిట్టిపోసిన జగన్ వీరాభిమాన నేత ఒకరు, ఎంచక్కా స్థానిక టీడీపీ ఎమ్మెల్యే పక్కనే దర్శనమిచ్చారు. చీరాలలో నాడు చంద్రబాబును తిట్టిపోసి, గత ఎన్నికల్లో పార్టీ మారిన మాజీ వైసీపీ ఎమ్మెల్యే ఒకరు.. ఇప్పుడు అక్కడి టీడీపీ ప్రముఖుడికి మార్గదర్శకుడట. రామచంద్రాపురంలో టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసిన వారే, ఇప్పుడు అదే పార్టీలో కనిపిస్తున్నారట. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు. అన్ని జిల్లాల్లో ఇవే దృశ్యాలు.అందువల్ల డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును చంపాలన్న కసితో.. ఆయన గుండెలమీద ఎక్కి తొక్కిన నిందితుడిని, ఇప్పుడు అదే టీడీపీ ఎమ్మెల్యే ఒకరు తన భుజం ఎక్కించుకోవడంలో పెద్ద వింతేమీ కాదేమో?! నాటి నర్సాపురం వైసీపీ రెబల్ ఎంపి రఘురామ కృష్ణంరాజును.. సీఐడీ చీఫ్ సునీల్ ఆధ్వర్యంలోని బృందం, హైదరాబాద్‌లో చెరబట్టి గుంటూరు సీఐడీ ఆఫీసుకు తీసుకువచ్చింది. ఆ సమయంలో కొందరు తన కాళ్లపై కొట్టారని, తన గుండెపై కూర్చుని తొక్కారంటూ రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు చేశారు. అయినా పట్టించుకోలేదు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయన గుంటూరులో లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. తర్వాత తనను కస్టోడియల్ టార్చర్ చేసిన వారిలో సునీల్ ప్రైవేట్ సైన్యం ఉందని, అందులో గుడివాడకు చెందిన తులసి బాబు ఉన్నారని ఫిర్యాదు చేశారు. అప్పటివరకూ సీఐడీ పోలీసులే ఆ ఘటనలో ఉన్నారని భావించిన వారు, రాజు ఫిర్యాదు చూసి నోరెళ్లబెట్టారు. ప్రత్యర్థులపై ప్రైవేట్ సైన్యాన్ని వాడి వేధించారని తెలిసి నిర్ఘాంతపోయారు.

అయితే విచిత్రంగా రాజు ఫిర్యాదు చేసిన తులసిబాబు అనే వ్యక్తి, గుడివాడ టీడీపీ ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడి అవతారమెత్తారు. సదరు ఎమ్మెల్యేకి తులసిబాబు కళ్లు, ముక్కు,చెవులుగా మారడంతో.. తులసిబాబును అరెస్టు చేయడం కష్టమన్న భావన ఏర్పడింది. అందుకే ఇప్పటిదాకా బాబు మీద ఈగ కూడ వాలలేదు. పోనీ.. తనపై ఫలానా తులసి బాబు హత్యాయత్నం చేశారని స్వయంగా డిప్యూటీ స్పీకర్, తన పార్టీకే చెందిన రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు చేసిన తర్వాతయినా.. సదరు ఎమ్మెల్యే, తనతో ఉన్న బాబును పక్కనపెట్టారా అంటే అదీ లేదు. ఎంచక్కా వెంటపెట్టుకునే తిప్పుకుంటున్నారు.

ఈ క్రమంలో తాజాగా, సదరు తులసిబాబును విచారణకు రమ్మని ఒంగోలు ఎస్పీ పిలిపించారు. సాధారణంగా అయితే నిందితుడయిన వ్యక్తి, చడీ చప్పుడు లేకుండా విచారణకు హాజరవ్వాలి. కానీ తులసి మాత్రం అందుకు భిన్నంగా.. వందలాది మంది గుడివాడ ఎమ్మెల్యే మద్దతుదారులతో వచ్చి, చంద్రబాబు జిందాబాద్.. తులసి బాబు జిందాబాద్.. జై తెలుగుదేశం అంటూ నినాదాలతో రచ్చ చేశారు. అంటే తామంతా టీడీపీకి చెందిన వాళ్లమేనని చెప్పారన్నమాట. తులసిబాబు వెంట లోపలికి వెళుతున్న అనుచరులను, పోలీసులు ఆపిన క్రమంలో అక్కడ చిన్న సైజు యుద్ధవాతావరణం. సరే.. తర్వాత సహ నిందితుడయిన విజయపాల్‌తో కలిపి విచారించడం.. తులసిని అరెస్టు చేయడం జరిగిందనుకోండి. అది వేరే విషయం.

అయితే ఇక్కడో ఆశ్చర్యమైన అంశాలు సమాధానం లేని ప్రశ్నగా మిగిలాయి. బాధితుడైన రఘురామకృష్ణంరాజు టీడీపీ ఎమ్మెల్యే. ప్లస్ డిప్యూటీ స్పీకర్. ఆయన ఫిర్యాదు చేయడంతో అరెస్టయిన వ్యక్తి కూడా, ఇప్పుడు అధికారికంగానే టీడీపీ నాయకుడు. ప్లస్ గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే ఖాసు దోస్తు. మరి ఈ పరిణామాలను, అరెస్టును ఎలా చూడాలి?

టీడీపీ ఎమ్మెల్యే ఫిర్యాదుతో.. టీడీపీ ఎమ్మెల్యే అనుచరుడైన, టీడీపీ నాయకుడు అరెస్టు అనా? టీడీపీలో ఉన్న సీఐడీ మాజీ చీఫ్ అనుచరుడు అరెస్టు అనా? గుడివాడ టీడీపీ నేత అరెస్టు అనా?! తాత్కాలిక రాజకీయ అవ సరాల కోసం జరుగుతున్న చేరికలపర్వంతో..ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో నాయకత్వం, ఇప్పటికయినా గ్రహిస్తే మంచిదన్నది కార్యకర్తల ఉవాచ.









రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు తన 35 ఏళ్ల ఉద్యోగ జీవితానికి సంబంధించి మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన దృశ్యాలివి. పలువురు మాజీ డీజీపీలతో పాటు, ఏబీ బ్యాచ్‌మేట్స్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరయి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


























జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 09, జనవరి 2025





# భవిష్యత్తులోనూ ఎన్డీయే కాంబినేషన్

(మొదటిపేజీ తరువాయి..)

ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభకు తరలివచ్చిన జనసందోహాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

## ఇటువంటి శుభదినం నా జీవితంలో చూడలేదు

'సభకు తరలొచ్చిన ప్రజానీకాన్ని చూస్తుంటే ఎక్కడ లేని ఆనందం కలుగుతోంది. మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షో అదిరింది. ప్రజల్లో విశ్వాసం, నమ్మకం ఉన్న నాయకుడు ప్రధాని మోదీ. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో నిలిచిపోతుంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా రాష్ట్రంలో రూ.2,08,548 కోట్ల విలువైన పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకున్నాం. ఇటువంటి శుభదినం నా జీవితంలో మొదటి సారి జరిగింది. పుడిమడక వద్ద ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్‌లో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది.



విశాఖ వాసుల చిరకాల కాంక్ష అయిన రైల్వే జోన్‌కు కూడా శంకుస్థాపన చేశాం. రైల్వే జోన్‌కు భూమి కేటాయించాలని కేంద్రం అడిగినా గత ప్రభుత్వం ఇవ్వలేదు. అధికారంలోకి రాగానే 52 ఎకరాల భూమి ఇచ్చాం. నేడు ప్రధాని ఆశీస్సులతో జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో రూ.1877 కోట్లు పెట్టుబడులతో బల్క్ డ్రగ్ పార్క్, రూ.4,593 కోట్లతో 10 ప్రాజెక్టులకు సంబంధించి రోడ్డు నిర్మాణం, విస్తరణ పనులు, రూ.2,139 కోట్లతో కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్, రూ.6,028 కోట్లతో 6 రైల్వే ప్రాజెక్టులు, రూ.3,044 కోట్లతో 234.28 కి.మీ రోడ్లు, రూ.5,718 కోట్లతో 323 కి.మీ మూడు రైల్వే లైన్ పనులకు శంకుస్థాన చేసుకున్నాం.' అని అన్నారు.

## భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్

'మన ప్రభుత్వం వచ్చి 7 నెలలే అయింది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఏపీకి మోదీ మొదటి సారి వచ్చి రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాన, ప్రారంభోత్సవాలు చేయడంపై ధన్యవాదాలు తెలుపుతున్నా. అనునిత్యం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజలకు ప్రధాని మోదీ దగ్గరయ్యారు. మోదీపై అభిమానం ఉత్తరాదికి పరిమితం అంటున్నారు. కానీ మోదీ.. దేశం, ప్రపంచం మెచ్చే నాయకుడు. మొన్నటి ఎన్నికల్లో నరేంద్రమోదీ, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నేను కలిసి పోటీ చేశాం. రాష్ట్ర చరిత్రలో లేని విజయాన్ని ప్రజలు మాకు ఇచ్చారు.

93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లు వేసి 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాల్లో విజయం కట్టబెట్టారు. భవిష్యత్తులోనూ ఏపీలో ఇదే కాంబినేషన్ కొనసాగుతుంది... ప్రధానిగా మోదీ ఉంటారు. హర్యానా, మహారాష్ట్రలో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ఘన విజయం సాధించిందంటే అదీ మోదీ చరిష్మా. రాసిపెట్టుకోండి ఢిల్లీలో గెలిచేది కూడా ఎన్డీయేనే. దానికి కారణం దేశం కోసం మోదీ పని చేసిన విధానం.' అని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు.



## మోదీ నినాదాలు సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన

'మోదీజీ... ప్రజల కోసం నిత్యం పోరాడే మీకు ప్రజలంతా అండగా ఉన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన అనే నినాదాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. పీఎం కిసాన్ నిధి కింద ఏడాదికి రైతులకు రూ.6 వేలు ఇస్తున్నారు. కరోనా సమయం నుంచి ఉచిత రేషన్ ఇస్తున్నారు. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతిశక్తి, భారత మాల వంటి ఉద్యమ కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

ఇళ్లులేని పేదలకు ఇళ్లు కట్టిస్తున్నారు. జనవరి 1న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరేలా పీఎం పసల్ బీమాను పెంచారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలను తీసుకొచ్చారు. 7 నెలల్లోనే ఇవన్నీ చేయగలిగారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాలతో మోదీ ముందుకెళ్తున్నారు. 2014 నాటికి ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5 స్థానానికి తీసుకొచ్చారు. 2029 నాటికి 3వ స్థానానికి, 2047నాటికి ప్రపంచంలో దేశం రెండు, లేదా మొదటి స్థానంలో ఉంటుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇది మరెవరికీ సాద్యం కాదు... ఒక్క మోదీకే సాధ్యం.' అని సీఎం తెలిపారు.





## రాష్ట్రంలో ఊపందుకున్న పెట్టుబడులు

'విభజన సమయంలో ఏపీకి న్యాయం చేయాలని కోరారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఏపీ జీవనాడి అయిన పోలవరం పనులు ఆగకుండా జరగడం కోసం 7 ముంపు మండలాలను ఏపీలో విలీనం చేస్తూ నాడు తొలి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించారు. విభజన హామీల్లో భాగంగా ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ యూనివర్సిటీ, సెంట్రల్ వర్సిటీ వంటి దాదాపు 12 సంస్థలను రాష్ట్రానికి కేటాయించారు. మళ్ళీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇచ్చింది.

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో పెంచిన పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం కింద ఆడబిడ్డలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా సూపర్–6 హామీలను అమలు చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. కష్టాలు, సమస్యలు ఉన్నాయి అధిగమిస్తాం. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని సుపరిపాలనలో ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. రాష్ట్ర బ్రాండ్‌ను పెంచుకుంటున్నాం. దేశానికి ముంబై ఏ విధంగా ఆర్థిక రాజధానిగా ఉందో, మన రాష్ట్రానికి విశాఖపట్నం కూడా ఆర్థిక రాజధాని. ఐటీ, ఫార్మా, పర్యాటక రంగాలు విశాఖలో పురోగతిలో ఉన్నాయి. ప్రధాని మోదీ అరకు కాఫీని ప్రమోట్ చేయడంతో ప్రపంచం మొత్తం మోస్ట్ బ్రాండ్‌గా తయారైంది.' అని తెలిపారు.

## మోదీజీ...మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుంటాం

'మోదీజీ...మీరు అభివృద్ధికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మేము మిమ్మల్ని ఎప్పుడూ స్ఫూర్తిగా తీసుకుంటాం. అమరావతి రాజధానికి మీరే శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతోనే రాజధానిని పూర్తి చేసుకుంటాం. దాన్ని మీరే ప్రారంభిస్తారు. మీరు ఒకసారి అమరావతి రావాలని కోరుతున్నాం. నదుల అనుసంధానికి కూడా మీరు ప్రాధాన్యం ఇస్తారు. పోలవరం ప్రాజెక్టును మీ నాయకత్వంలో పూర్తి చేస్తాం. మీ ఆశీస్సులతో నదుల అనుసంధానం ప్రారంభిస్తున్నాం.. మీ ఆశీస్సులతోనే పూర్తి చేస్తాం. బీపీసీఎల్ ప్రాజెక్టు అత్యంత వెనకబడిన ప్రాంతమైన రామాయపట్నం వచ్చింది. రాష్ట్ర ప్రజల మీకు ధన్యవాదాలు చెబుతున్నారు.

గూగుల్ కూడా ఏఐలో పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నం వస్తోంది. గూగుల్ ప్రతినిధులు నాతో సమావేశమైనప్పుడు భవిష్యత్తులో పన్నులు పెంచే అవకాశం ఉందా అని ప్రస్తావించారు. ఇటీవల ప్రధానితో సమావేశమైనప్పుడు ఈ అంశం ప్రస్తావించాను. ప్రభుత్వం తెచ్చిన పాలసీల్లో మార్పులు ఉండవు.. మీరు ధైర్యంగా ముందుకెళ్లండని చెప్పారు. దీనికంటే విశాఖ ప్రజలకు ఏం కావాలి.? మోదీజీ... మీ బడి, నా బడి ఒకటే. రేపు చేయాల్సిన పని, నిన్ననే చేసి ఉంటే బాగుండేదని ఆలోచించే ప్రధాని ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టం.

అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ఎన్డీయే విధానం. కొప్పర్తి, ఓర్వకల్లుకు ఇండస్ట్రియల్ పార్కులు వచ్చాయి. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. వికసిత్ భారత్ నరేంద్ర మోదీ కల. స్వర్ణాంధ్ర ప్రదేశ్ మన కల. ప్రధాని దేశాన్ని ప్రపంచంలో నిలబెడితే...2047 నాటికి ఏపీ దేశంలో అగ్రస్థానంలో ఉండాలి. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు సరైన సమయంలో మోదీ దేశానికి ప్రధాని అయ్యారు.' అని సీఎం అన్నారు.

## ఇక విజయాలు తప్ప అపజయాలు ఉండవు

'మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు నిరంతరం కొనసాగించాలి. మధ్యలో వచ్చే విధ్వంస పాలకులతో లక్ష్యాన్ని చేరుకోలేం. నిరంతర పాలన ఇస్తే ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందో చేసి నిరూపించిన వ్యక్తి మోదీ. ఎన్డీయే బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. ఇక్కడ కూటమి ధృడంగా ఉంటే ఏపీ బలంగా ఉంటుంది.



డబుల్ ఇంజన్ సర్కార్... డబుల్ డిజిట్ గ్రోత్. రెండు ప్రభుత్వాలు ఒక్కటిగా ఉంటే రెండంకెల వృద్ధి సాధ్యమై పేదరికం పోతుంది. కూటమి తరపున హామీ ఇస్తున్నా... పేదరికం లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తాం. ఇది మొదటి అడుగు... ఇక జయాలే తప్ప అపజయం ఉండదు.' అని సీఎం చంద్రబాబు అన్నారు.










జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 09, జనవరి 2025

## మారుతి చేతుల మీదుగా అప్సరా రాణి 'రాచరికం'



అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో 'రాచరికం' అనే చిత్రం తెరకెక్కింది. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి, ఈశ్వర్ వాసె ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లతో అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ మారుతి రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ మూవీ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ కనించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం చాలా కొత్తగా ఉంది. విలేజ్ పొలిటికల్ రివేంజ్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీ ట్రైలర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. "రాచకొండ ఒక అడవి లాంటిదబ్బా.. ఈడ బలంతో పోరాడే పులులు, బలగంతో పోరాడే ఏనుగులు, ఎత్తుకు పై ఎత్తు వేసే గుంట నక్కలు, కాసుకుని కాటేసే విష సర్పాలు ఉంటాయి.. వాటి మధ్య జరిగే పోరులో రక్త పాతాలే తప్పా రక్త సంబంధాలు ఉండవు" అంటూ సాగిన ఈ ట్రైలర్ ఆద్యంతం అద్భుతంగా ఉంది. విజువల్స్, యాక్షన్, బీజీఎం ఇలా అన్నీ నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి.

## 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్'

రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. బుధవారం(జనవరి8న) యష్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, సినీ ప్రేక్షకులకు ఆయన లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' నుంచి 'బర్త్ డే పీక్' అంటూ గ్లింప్స్ రూపంలో ట్రీట్‌ను విడుదల చేశారు. ఈ వీడియోను గమనిస్తే యష్ స్టైలిష్ లుక్‌తో కనిపిస్తున్నారు. రొటీన్‌కు భిన్నంగా బోల్డ్ కంటెంట్‌తో సినిమా కథను వెండితెరపై ఆవిష్కరించే విధానంలో హద్దులను చెరిపేసేలా బర్త్ డే పీక్ ఉంది. యష్ గడ్డంతో పెడోరా, సూట్ డ్రెస్ వేసుకుని సిగార్ కాలుస్తూ స్టైలిష్‌గా కనిపిస్తూ క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వటాన్ని, క్లబ్‌లోని ప్రతీ ఒక్కరి దృష్టిని యష్ ఆకర్షించటాన్ని గమనించవచ్చు. ఆయన క్లబ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న తీరు వావ్ అనేలా మరో డిఫరెంట్ అవతార్‌లో రాకింగ్ స్టార్ మెప్పించటం ఖాయంగా అనిపిస్తోంది. బోల్డ్‌గా, రెచ్చగొట్టే మూమెంట్స్‌తో నిండిన ఈ గ్లింప్స్ ప్రేక్షకులను మత్తుతో కూడిన ఆకర్షణీయమైన, హద్దులు దాటిన ప్రపంచంలోకి ఆహ్వానిస్తుంది. సినిమా ఓ డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుందనటంలో సందేహం లేదు. టాక్సిక్ సినిమా గురించి, రాకింగ్ స్టార్ యష్ గురించి డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ "'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సినిమా రొటీన్‌కు భిన్నంగా తెరకెక్కించిన సినిమా. గ్లింప్స్ చూస్తుంటేనే మనలో తెలియని ఓ డిఫరెంట్ ఫీలింగ్ కలుగుతుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా ఈ



సినిమాకు సంబంధించిన బర్త్ డే పీక్‌ను విడుదల చేశాం. యష్ దేశంలో పేరున్న వ్యక్తి. సినిమా ప్రపంచంలో డిఫరెంట్ స్టైల్ కలిగిన వ్యక్తి. అతన్ని దగ్గరగా గమనించే వారికి లేదా అతనితో కలిసి ప్రయాణించే వారికి తనెంత ముందు చూపుతో ఆలోచిస్తున్నాడనే విషయం తెలుస్తుంది. తను సినిమాల్లో చూపించబోయే కొత్తదనం గురించి బయటకు చెప్పరు.

## భాగ్యం లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ చేయలేదు

### - ఐశ్వర్య రాజేష్



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు ?**

**ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

సుడల్ వెబ్ సిరిస్ షూటింగ్ లో వున్నప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి గారి నుంచి కాల్ వచ్చింది. ఓ క్యారెక్టర్ కి లుక్ టెస్ట్ చేయాలని అన్నారు. నేను చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఆయన సినిమాలన్నీ చూశాను. ఇందులో నా క్యారెక్టర్ కి ఒక యాస వుంది. ఆ యాసతో పాటు ఆ లుక్ టెస్ట్ కోసం హైదరాబాద్ వచ్చాను. ఓ డైలాగ్ ఇచ్చారు. రెండు లైన్స్ చెప్పగానే చాలని చెప్పి స్క్రిప్ట్ ని నరేట్ చేశారు. నరేషన్ లో పడిపడి నవ్వుకున్నాను. నా కెరీర్ లో ఇంత ఎంజాయ్ చేసి విన్న స్క్రిప్ట్ ఇదే. భాగ్యం క్యారెక్టర్ కోసం చాలా వెదికారు. ఆ పాత్ర నాకు దక్కడం ఆనందంగా వుంది.

ఇప్పటివరకూ చాలా సినిమాలు చేశాను.'సంక్రాంతికి వస్తున్నాం' నాకు చాలా స్పెషల్. గోదారి గట్టు పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే ప్రతి ఒక్కరూ నాతో ఫోటో తీసుకుంటున్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. ఆ సాంగ్ ఒక వైల్డ్ ఫైర్ లా పాకింది.

తెలుగులో నాకు ఇప్పటివరకూ సరైన డ్యూయెట్ సాంగ్ పడలేదు. ఆ లోటు గోదారి గట్టు పాటతో తీరింది. వెంకటేష్ గారు లాంటి బిగ్ హీరోతో ఇంత అద్భుతమైన సాంగ్ చేయడం అది ఇంత వైరల్ హిట్ కావడం ఆనందంగా వుంది. అలాగే సినిమాలో పాటన్నీ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం పాసైపోయినట్లే. ట్రైలర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా.

**వెంకటేష్‌తో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది?**

బిగినింగ్ లో చాలా భయం వేసింది. ఎందుకంటే భాగ్యం.. మామూలు క్యారెక్టర్ కాదు. కత్తిమీద సాములాంటి క్యారెక్టర్. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ఇంతకుముందు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. ఆడియన్స్ చుస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. చాలా క్రూసియాల్ రోల్. కాస్త శ్రుతిమించిన ఓవర్ డోస్ అయిపోతుంది. భాగ్యం పాత్రని అర్థం చేసుకోవడానికి నాకు పదిరోజులు పట్టింది. వెంకీ ఎమోషన్స్ అన్నీ నేచరల్ గా వుంటాయి. ఆయన టైమింగ్ అద్భుతం. ఆయనతో కలసి యాక్ట్ చేయడం మామూలు విషయం కాదు. అయితే ఆయన చాలా ఎంకరేజ్ చేసేవారు. భాగ్యం క్యారెక్టర్ లో అదరగొడుతున్నావ్ అని మెచ్చుకునే వారు. కానీ డైలాగులు ఇచ్చేటప్పుడు టెన్షన్ వచ్చేసేది. చేతులు వణికేవి. ఒకసారి ఫీవర్ కూడా వచ్చింది(నవ్వుతూ). వెంకీ , అనిల్ సపోర్ట్ మర్చిపోలేను. వెంకీ గారు చాలా పాజిటివ్ గా వుంటారు. వండర్ ఫుల్ పర్సన్.

భాగ్యం లాంటి క్యారెక్టర్ ఐదారేళ్ళుగా తెలుగు సినిమాల్లో చూడలేదు. చాలా ఫ్రెష్ రోల్. ఇలాంటి ఫ్యామిలీ ఫీల్ గుడ్ సినిమా వచ్చి చాలా రోజులైయింది. అందరూ కనెక్ట్ చేసుకునే సినిమా ఇది. అనిల్ గారు చాలా క్రియేటివ్‌గా ఈ కథని చెప్పారు.

## 12 రోజుల్లోఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ "డ్రింకర్ సాయి"



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత డిసెంబర్ 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యునానమస్ గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. "డ్రింకర్ సాయి" సినిమా యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవు తోంది. ఈ సినిమా 12 రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 5.74 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమాలోని కంటెంట్ యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటోంది.

## 'డాకు మహారాజ్' ఒక పూర్తి ప్యాకేజ్ లా ఉంటుంది : శ్రద్ధా శ్రీనాథ్

**నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.**



**బాలకృష్ణ గురించి?**

ఎన్నో ఏళ్ళ నుంచి సినీ పరిశ్రమలో ఉన్నాను, నేనొక బిగ్ స్టార్ ని అనే అహం బాలకృష్ణ గారిలో కొంచెం కూడా ఉండదు. సెట్స్ లో అందరితో సరదాగా ఉంటారు. తనకంటే చిన్నా పెద్దా అని చూడకుండా దర్శకుడికి ఆయన ఎంతో గౌరవం ఇస్తారు. సినిమా కోసం దర్శకుడు ఏం చెప్తే అది చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు.

**'డాకు మహారాజ్' సినిమాలో నటించడం ఎలా ఉంది?**

నేను ఇప్పటివరకు కొన్ని విభిన్న సినిమాలు చేశాను. అయితే ఈ చిత్రం మాత్రం ఒక పూర్తి ప్యాకేజ్ లా ఉంటుంది. ఇలాంటి నేను ఇప్పటి వరకు చేయలేదు. కామెడీ, యాక్షన్, ఎమోషన్ అన్నీ ఉంటాయి. పైగా బాలకృష్ణ గారి సినిమా అంటే ఎక్కువ మంది ప్రేక్షకులకు నా ప్రతిభను చూపించే అవకాశం ఉంటుంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

నా పాత్ర పేరు నందిని. చాలా సాఫ్ట్ గా ఉంటుంది. ఎంతో ఓపిక ఉంటుంది. అదే సమయంలో ఎప్పుడు మాట్లాడాలో స్పష్టంగా తెలుసు. నా పాత్రలో ఎంతో డెప్త్ ఉంటుంది. నటనకు కూడా ఎంతో ఆస్కారముంది.



**'డాకు మహారాజ్' మీ సినీ కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపనుంది?**

ఈ సినిమాపైనా, ఇందులో నేను పోషించిన నందిని పాత్ర పైనా ఎంతో నమ్మకంగా ఉన్నాను. నందిని పాత్రతో ప్రేక్షకులకు మరింత చేరువ కానున్నాను.

**ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజింగ్‌గా అనిపించింది ఏంటి?**

నటిగా ఈ సినిమా నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా ఇందులో డైలాగ్ లు కరెక్ట్ మెజర్ లో ఉంటాయి. డబ్బింగ్ చెప్పడానికి ఎక్కువ సమయం తీసుకున్నాను. ప్రతి డైలాగ్ మీద ఎంతో కేర్ తీసుకొని డబ్బింగ్ చెప్పించారు.

**మీ పాత్ర పరంగా 'జెర్సీ', 'డాకు మహారాజ్' సినిమాల్లో ఏది బెస్ట్ అంటే ఏం చెప్తారు?**

రెండూ వేటికవే ప్రత్యేకం. జెర్సీలో నేను పోషించిన సారా పాత్ర నా మనసుకి బాగా నచ్చిన పాత్ర. ప్రేక్షకులు కూడా ఎంతో ఆదరించారు. ఇప్పుడు డాకు మహారాజ్ లోని నందిని పాత్ర కూడా ప్రేక్షకులకు ఆ స్థాయిలో చేరువ అవుతుందనే నమ్మకం ఉంది.

**సితార ఎంటర్‌టైన్మెంట్స్ గురించి?**

సితార ఎంటర్‌టైన్మెంట్స్ నాకు జెర్సీ వంటి మెమరబుల్ ఫిల్మ్ ని ఇచ్చింది. నాపై నమ్మకం ఉంచి, ఇప్పుడు 'డాకు మహారాజ్'లో మరో మంచి పాత్ర ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. సితార ఎన్నో మంచి మంచి సినిమాలను నిర్మిస్తూ ఉంటుంది. అలాంటి బ్యానర్ లో సినిమా చేయడం ఎప్పుడూ గౌరవంగానే భావిస్తాను.

**దర్శకుడు బాబీ గురించి?**

బాబీ ప్రతిభగల దర్శకుడు. సినిమా పట్ల ఆయనకు ఎంతో పాషన్ ఉంది. అలాగే, బాబీలో మంచి నటుడు కూడా ఉన్నాడు. అద్భుతమైన సూచనలు ఇస్తూ, నటీనటుల నుంచి మంచి నటనను రాబట్టుకుంటారు.

**ుకు ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని ఉంది?**

అన్ని రకాల సినిమాలు చేయాలని ఉంది. నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలు పోషించడానికి ఎక్కువ ఇష్టపడతాను.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144